అర్జున్ సమాచారం
PRGI NO: TGTEL/25/A5314
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్
నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | శనివారం 20, జూన్ 2026 | సంపుటి :1 సంచిక : 173 | పేజీలు : 8 , వెల.2.00










## టెలిగ్రామ్‌కు చుక్కెదురు..

### కేంద్రం నిర్ణయాన్ని సమర్థించిన ఢిల్లీ హైకోర్టు

నీట్ పరీక్ష నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం టెలిగ్రామ్‌పై తాత్కాలిక నిషేధం విధించడాన్ని ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టెలిగ్రామ్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సరైనదేనని జస్టిస్ తేజస్ కారియా తేల్చి చెప్పారు.కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. 2






## విద్యార్థులకు సర్కార్ గుడ్‌న్యూస్..

6 లో..



### 22 రకాల వస్తువులతో యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్స్!

తెలంగాణలో విద్యా, క్రీడా రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ప్రతిష్ఠాత్మక 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్' పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం (జూన్ 19) హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను పంపిణీ చేశారు.

### మేకెదాటు డ్యామ్‌కు వ్యతిరేకంగా


## తమిళనాడు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం

కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. డ్యామ్ నిర్మాణంతో కావేరి డెల్టా రైతులకు తీవ్రనష్టం కలుగుతుందని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. గత నెలలో తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. 2



### నక్సల్ రహిత భారత్ లక్ష్య సాధనపై

## కేంద్ర హోం శాఖ కీలక ప్రకటన



2

నక్సల్ రహిత భారత్ లక్ష్య సాధనపై కేంద్ర హోం శాఖ ప్రకటన జారీ చేసింది. దేశ అంతర్గత భద్రతలో భాగంగా హోం శాఖ కీలక మైలురాయిని చేరిందని ప్రకటించింది. ఈ మేరకు నక్సలిజం అణచివేతపై నివేదికను విడుదల చేసింది. నక్సల్ రహిత భారత్ లక్ష్య సాధనలో అత్యంత వ్యూహాత్మక అడుగులు వేసినట్లు హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. 'ట్రేస్, టార్గెట్, న్యూట్రలైజ్' సిద్ధాంతంతో మావోయిస్టుల నెట్‌వర్క్‌ను భద్రతా దళాలు పూర్తిగా నిర్వీర్యం చేశాయని పేర్కొంది. ఒకప్పుడు నక్సలైట్లకు కోటలుగా ఉన్న వారి సురక్షిత ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నట్లు హోం శాఖ వెల్లడించింది. నక్సలిజంపై పోరులో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చి అధునాతన లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్‌లను రంగంలోకి దింపినట్లు తెలిపింది.

### యువతకు ప్రధాని మోదీ 24 కోట్ల ఉద్యోగాలు బాకీ

సంగారెడ్డి జిల్లాకు బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ తదితర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జాగ్గారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థలను బీజేపీ ప్రైవేటీకరణ చేస్తుందని మండిపడ్డారు.



2



### ఫోన్ ట్యాపింగ్ కేసు.. చికోటి ప్రవీణ్ సంచలన విషయాలు వెల్లడి.. 2

### సింగరేణిపై బీజేపీ చిల్లర రాజకీయాలు మానుకోవాలి



2

సింగరేణిపై బీజేపీ ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలి ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. సింగరేణి సంస్థపై మాట్లాడే నైతిక అర్హత గానీ, అక్కడ పర్యటించే హక్కు గానీ బీజేపీకి ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు.

### విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదు..

## సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యం: సీపీ సజ్జనార్ 2



మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈరోజు(శుక్రవారం) హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం నిర్వహించారు.




2

### వాన్‌పిక్ ఆస్తుల వ్యవహారం.. హైకోర్టులో ఈడీ పిటిషన్ డిస్మిస్

# నక్సల్ రహిత భారత్ లక్ష్య సాధనపై కేంద్ర హోం శాఖ కీలక ప్రకటన

ఢిల్లీ: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

నక్సల్ రహిత భారత్ లక్ష్య సాధనపై కేంద్ర హోం శాఖ ప్రకటన జారీ చేసింది. దేశ అంతర్గత భద్రతలో భాగంగా హోం శాఖ కీలక మైలురాయిని చేరిందని ప్రకటించింది. ఈ మేరకు నక్సలిజం అణచివేతపై నివేదికను విడుదల చేసింది. నక్సల్ రహిత భారత్ లక్ష్య సాధనలో అత్యంత వ్యూహాత్మక అడుగులు వేసినట్లు హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. 'ట్రేస్, టార్గెట్, న్యూట్రలైజ్' సిద్ధాంతంతో మావోయిస్టుల నెట్‌వర్క్‌ను భద్రతా దళాలు పూర్తిగా నిర్వీర్యం చేశాయని పేర్కొంది. ఒకప్పుడు నక్సలైట్లకు కోటలుగా ఉన్న వారి సురక్షిత ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నట్లు హోం శాఖ వెల్లడించింది. నక్సలిజంపై పోరులో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చి అధునాతన లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్‌లను రంగంలోకి దింపినట్లు తెలిపింది. కాల్ లాగ్ విశ్లేషణ, మొబైల్ డేటా అనలిటిక్స్ ద్వారా మావోల కమ్యూనికేషన్ వ్యవస్థను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. సోషల్





మీడియాలో నిరంతర నిఘా ద్వారా వారి డిజిటల్ ప్రచారం, నిధుల సమీకరణ, నియామకాలకు గట్టి బ్రేక్ వేసినట్లు వెల్లడించింది. సాంకేతిక ఇన్‌పుట్‌ల ద్వారా క్షేత్రస్థాయిలో ఉన్న భద్రతా దళాల కార్యాచరణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచినట్లు వివరించింది. కాగా, 'ఆపరేషన్ కగార్' పేరుతో 2026 మార్చి నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు దేశవ్యాప్తంగా వారి కదలికలపై నిఘా పెట్టింది. ఎన్‌కౌంటర్లలో కొంతమంది అగ్రనేతలను భద్రతా దళాలు మట్టుబెట్టగా.. మరికొంతమంది జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. మరోవైపు మావోయిస్టు కార్యకర్తలు, సానుభూతిపరులు కూడా భారీ సంఖ్యలో వివిధ రాష్ట్రాల పోలీసుల ఎదుట లొంగిపోయారు.

# తెలంగాణలో మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి కీలక ముందడుగు



హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి కీలక ముందడుగు పడింది. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ అమలుకు కేంద్రం నుంచి అధికారిక అనుమతి లభించింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాపూఘాట్‌ను 'గాంధీ సరోవర్'గా అభివృద్ధి చేయడానికి వర్కింగ్ పర్మిషన్‌ను మంజూరు చేసింది. రూ.533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి వినియోగానికి అనుమతిచ్చింది. ఆర్టిలరీ సెంటర్ గోల్కొండ పరిధిలోని భూమిలో అభివృద్ధి పనులకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది.

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌కు కృతజ్ఞతలు: సీఎం రేవంత్

మూసీ రిఫర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు కేంద్రం అనుమతి ఇవ్వడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌కు సీఎం కృతజ్ఞతలు తెలియజేశారు. మూసీ పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ అభివృద్ధి విజన్‌లో ఇదో మైలురాయన్నారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని పర్యావరణ, సాంస్కృతిక, ప్రజా ఆస్తిగా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
టెలిగ్రామ్‌కు చుక్కెదురు..

# కేంద్రం నిర్ణయాన్ని సమర్థించిన ఢిల్లీ హైకోర్టు




న్యూఢిల్లీ: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

నీట్ పరీక్ష నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం టెలిగ్రామ్‌పై తాత్కాలిక నిషేధం విధించడాన్ని ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టెలిగ్రామ్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సరైనదేనని జస్టిస్ తేజస్ కారియా తేల్చి చెప్పారు. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. అక్రమ, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారికి టెలిగ్రామ్ ప్రధాన సాధనంగా మారిందని అన్నారు. అనుమానాస్పద ఛానల్స్‌పై చర్యలు తీసుకోవాలని గతంలో పలుమార్లు టెలిగ్రామ్‌కు సూచించామని అన్నారు. అయినప్పటికీ కంపెనీ తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని చెప్పారు. మరోవైపు, టెలిగ్రామ్ తరఫున సీనియర్ న్యాయవాది ధ్రువ్ మెహతా వాదనలు వినిపిస్తూ ఎమర్జెన్సీ అధికారలతో నిషేధం విధించడాన్ని కేంద్రం సమర్థించుకోజాలదని అన్నారు. సంబంధిత కంటెంట్‌ను మాత్రమే బ్లాక్ చేయకుండా మొత్తం యాప్‌పై ఎందుకు నిషేధం విధించాల్సి వచ్చిందో వివరించలేదని పేర్కొన్నారు. కేవలం నీట్ పరీక్షతో దేశ సార్వభౌమత్వం, సమగ్రతకు ముప్పు ఏర్పడుతుందా? అని ప్రశ్నించారు. అయితే, కోర్టు కేంద్రం వాదనలను సమర్థించింది. సెక్షన్ 69ఏ కింద ఒక డిజిటల్ వేదికను నిషేధించే అధికారం ప్రభుత్వానికి ఉందని జస్టిస్ తేజస్ కారియా స్పష్టం చేశారు. నిషేధం ఎత్తివేత కోరుతూ టెలిగ్రామ్ చేసిన అభ్యర్థనను తిరస్కరించారు. జూన్ 22 వరకూ కేంద్రం టెలిగ్రామ్‌పై నిషేధం విధించిన విషయం తెలిసిందే.

# మేకెదాటు డ్యామ్‌కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం

చెన్నై, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. డ్యామ్ నిర్మాణంతో కావేరి డెల్టా రైతులకు తీవ్రనష్టం కలుగుతుందని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. గత నెలలో తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణాన్ని అడ్డుకోవాలని వినతి పత్రం సమర్పించారు. కావేరి నిర్వాహక మండలిలో సభ్యులుగా ఉన్న రాష్ట్రాల ఆమోదం లేకుండా మేకెదాటు ప్రాజెక్టును చేపట్టడానికి వీలులేదని, ఈ విషయమై కేంద్ర జలశక్తి శాఖకు, కేంద్ర నీటి వనరులకు శాఖకు ఆదేశాలివ్వాలని మోదీని కోరారు.

## అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం..

తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య వివాదానికి దారి తీసిన మేకెదాటు ప్రాజెక్ట్‌పై తమిళనాడు అసెంబ్లీలో కీలక తీర్మానం జరిగింది. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కర్ణాటక ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్ట్ కావేరి నదీ జలాల వివాదాల ట్రిబ్యునల్ తుది అవార్డుతో పాటు.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పర్యావరణ, సాంకేతిక అనుమతులు సహా ప్రాజెక్టుకు సంబంధించిన ఎలాంటి అనుమతులూ ఇవ్వొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి కాంగ్రెస్, వీసీకే, ఇతర పార్టీలు మద్దతు తెలిపాయి.

# యువతకు ప్రధాని మోదీ 24 కోట్ల ఉద్యోగాలు బాకీ: జగ్గారెడ్డి

సంగారెడ్డి, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాకు బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ తదితర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జాగ్గారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థలను బీజేపీ ప్రైవేటీకరణ చేస్తుందని ఆయన మండిపడ్డారు. శుక్రవారం సంగారెడ్డిలోని ఐబీ గెస్ట్ హౌస్‌లో జగ్గారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ.. నెహ్రూ పాలనని బ్రేక్ చేశామని బీజేపీ నేతలు సంబరాలు చేస్తున్నారని వ్యంగ్యంగా అన్నారు. రాహుల్ గాంధీ తల్లి, తండ్రి, తాత, నానమ్మ, ముత్తాత దేశం కోసం ఏం చేశారో తాను వివరిస్తానని తెలిపారు. మరి12 ఏళ్ల ప్రధాని మోదీ పాలనలో ఏం చేశారో సమాధానం చెబుతారా? అంటూ బీజేపీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల పేరుతో ప్రధాని మోదీ యువతకి 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా 350 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేశామని చెప్పారు. రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలతో పాటు, దేశ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. చికోటి ప్రవీణ్ సంచలన విషయాలు వెల్లడి..

హైదరాబాద్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీజేపీ అధికార ప్రతినిధి చికోటి ప్రవీణ్ విచారణ ముగిసింది. దాదాపు గంటన్నరపాటు ప్రవీణ్‌ను సిట్ అధికారులు విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సిట్ కార్యాలయంలో ఆయనను అధికారులు విచారించారు. విచారణకు ముందు సిట్ కార్యాలయం ఎదురుగా ఉన్న అమ్మవారి దేవాలయంలో దర్శనం చేసుకున్నారు చికోటి ప్రవీణ్. సిట్ విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. 'ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాను. మా ఫోన్లు ట్యాప్ చేసి వ్యక్తిగత విషయాలను విన్నారు. ఊహించిన దానికన్నా ఘోరంగా ఫోన్ల ట్యాపింగ్ జరిగినట్లు విచారణలో నాకు అర్థమైంది. నేను 200మంది ఫోన్లు మాత్రమే ట్యాప్ అయ్యాయని అనుకున్నా. కానీ ఆ జాబితా రెండు వేలకు పైగా ఉంది. నాకు దగ్గరిగా ఉన్న వారి ఫోన్లనూ విన్నారు. విచిత్రం ఏమిటంటే, ఎక్కువగా బీఆర్ఎస్ నాయకులకు సంబంధించిన ఫోన్లనే ట్యాప్ అయ్యాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భార్యలు, పనిమనుషులకు సంబంధించిన ఫోన్లను ట్యాప్ చేశారు. రాధా కిషన్ రావు ఎవరో తెలియదని కేసీఆర్ అన్నారు. ఆయన నియామకానికి సంబంధించిన జీవో తెచ్చింది కేసీఆర్ కాదా?. ఇలాంటి నీచమైన రాజకీయాలు ప్రపంచంలో బీఆర్ఎస్ తప్ప ఎవరూ చేయరు. ఇది ముమ్మాటికీ కేసీఆర్, కేటీఆర్ చేయించిన ట్యాపింగే. రాధా కిషన్ రావు ఆస్తులపై విచారణ చేయించాలి. లేదంటే కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖలు రాస్తాం. ఫోన్ ట్యాపింగ్ కేసును సీఎం రేవంత్ రెడ్డి పారదర్శకంగా విచారణ చేయించాలి. నాపై ఈడీ దాడులు జరగడానికి ముందే నా ఫోన్ సంభాషణలు విన్నారు. ఈ కేసు నిందితులకు నార్కో అనాలిసిస్ పరీక్ష నిర్వహిస్తే అసలు నిజాలు బయటకు వస్తాయి' అని తెలిపారు. కాగా, బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు తెలంగాణ డీజీపీకి చికోటి ప్రవీణ్ ఫిర్యాదు చేశారు. టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు ట్యాపింగ్ చేసినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణలో చికోటి ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన సిట్ అధికారులు నేడు విచారణకు పిలిచి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.

# సింగరేణిపై బీజేపీ చిల్లర రాజకీయాలు మానుకోవాలి

## ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్

హైదరాబాద్,

సింగరేణిపై బీజేపీ ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలి ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. సింగరేణి సంస్థపై మాట్లాడే నైతిక అర్హత గానీ, అక్కడ పర్యటించే హక్కు గానీ బీజేపీకి ఎంతమాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. బొగ్గు బ్లాకులను ప్రైవేటుపరం చేయాలని నిర్ణయించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న బీజేపీ నాయకులు.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని సింగరేణికి వెళ్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ చర్యల ద్వారా బీజేపీ ఎంతటి దౌర్భాగ్య స్థితిలో ఉందో స్పష్టంగా అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. సింగరేణి సంస్థను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కుట్రలు పన్నుతున్నాయని అద్దంకి దయాకర్ ఆరోపించారు. పైకి మాత్రం వేర్వేరుగా నటిస్తున్నప్పటికీ.. ఈ రెండు పార్టీలు రాజకీయ మిత్రులని విమర్శించారు. సింగరేణిని చుట్టుముట్టి ఇరు పార్టీలు చేస్తున్నవి కేవలం రాజకీయాలేనని మండిపడ్డారు. దేశంలో బొగ్గు గనులను ప్రైవేటీకరిస్తున్న విధానంపై, సింగరేణిని ప్రైవేటుపరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై కిషన్ రెడ్డి తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనులను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న బీజేపీకి, బొగ్గు నిల్వలపై మాట్లాడే అర్హత ఎక్కడిదని నిలదీశారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ ముప్పు నుంచి కాపాడింది, నిరంతరం ఆదుకుంటున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు.

# విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదు.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యం: సీపీ సజ్జనార్

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

: మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈరోజు(శుక్రవారం) హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచించారు. విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవాలని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాదకరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

# వాన్‌పిక్ ఆస్తుల వ్యవహారం.. హైకోర్టులో ఈడీ పిటిషన్ డిస్మిస్

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

వాన్‌పిక్ ఆస్తుల వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కి(ఈడీ) తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. వాన్‌పిక్ ఆస్తుల విడుదలకు వ్యతిరేకంగా ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసిన వాన్‌పిక్ ఆస్తులను విడుదల చేయాలని గతంలో అప్పిలేట్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ట్రిబ్యునల్ ఆదేశాలను హైకోర్టులో ఈడీ సవాల్ చేసింది. ఈ వ్యవహారంలో క్విడ్-ప్రోకో జరిగిందని ఈడీ వాదనలు వినిపించింది. ట్రిబ్యునల్ ఉత్తర్వులపై స్టే విధించాలని హైకోర్టును కోరింది. ఈ ఆస్తులు.. ఎలాంటి ముడుపులు, నేరపూరిత రాబడుల ద్వారా సంపాదించినవి కావని వాన్‌పిక్ తరఫున న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. ప్రారంభంలో ఈడీ జారీ చేసిన తాత్కాలిక అటాచ్‌మెంట్ ఉత్తర్వులు సరైనవి కావని పేర్కొన్నారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు.. అప్పిలేట్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను సమర్థించింది. ఈడీ వేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన.. హీరో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు..

హైదరాబాద్,

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హీరో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. సోమవారం వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని అల్లు అర్జున్‌ను ఆదేశించింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఏ11 నిందితుడిగా చేర్చారు. థియేటర్ యజమాన్యాన్ని ఏ1 నుంచి ఏ10 వరకు నిందితులుగా చేర్చారు. 23 మందిని నిందితులుగా చేర్చి పోలీసులు చార్జ్‌షీట్ వేశారు. అల్లు అర్జున్‌తో పాటు మిగిలిన వారికి కూడా నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది.

కేసు వివరాలు..

2024 డిసెంబర్ 5వ తేదీన పుష్ప-2 సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది. డిసెంబర్ 4వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్ షోలు పడ్డాయి. ప్రీమియర్ షో చూడ్డానికి రేవతి అనే మహిళ తన కుమారుడు శ్రీతేజ్‌తో కలిసి సంధ్య థియేటర్‌కు వచ్చింది. ఈ నేపథ్యంలోనే థియేటర్ దగ్గర చోటు చేసుకున్న తొక్కిసలాటలో ఆమె సంఘటనా స్థలంలోనే మృతి చెందగా.. శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. విచారణ జరిపిన కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో అతడిని చర్లపల్లికి జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలోనే అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మొదట నాలుగు వారాల మధ్యంతర బెయిల్, ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది.

# అవినీతిపై ప్రశ్నిస్తే ఎదురుదాడులా?

## సమాధానం చెప్పకుండా తప్పించుకోలేరు

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై కొప్పుల ఫైర్

**కరీంనగర్,**

ధాన్యం కొనుగోళ్లు, సంక్షేమ హాస్టళ్ల టెండర్లలో భారీ అవినీతి జరిగిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. ఈ విషయాలపై సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలకు



దిగుతున్నారని మండిపడ్డారు. ధర్మపురి నియోజకవర్గంలోని ఇసుక రీచ్‌లు మాయమయ్యాయన్న అంశం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ మేరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు నిజంగా ధైర్యం ఉంటే మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రజల ముందుకు రావాలని సవాల్ విసిరారు. మంత్రి పదవికి రాజీనామా చేయడం అంత సులభమైన విషయం కాదని, ఎన్నో కష్టాలు పడి ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన లక్ష్మణ్‌కు రాజీనామా చేసే ధైర్యమే లేదని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు, అవినీతి ఆరోపణలపై సమాధానాలు చెప్పలేక వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. హరీశ్‌రావును 'దొర' అంటూ కులాన్ని ప్రస్తావిస్తూ రాజకీయాలు చేస్తున్నావా? అంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హాయాంలో కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఏనాడు ఆపలేదని గుర్తు చేశారు. రైతు భీమా ప్రీమియం గడువు పూర్తయి నాలుగు నెలలు అయిందని, రైతులు చనిపోతే ఆ కుటుంబాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. డిస్కం పేరుతో రైతులకు విద్యుత్తు కోతను తీసుకురానున్నారని ఆరోపించారు. రిజర్వాయర్లు, మెయిన్ కెనాల్స్ పూర్తి చేసి వేల ఎకరాలకు నీరిచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వముదేనని, పిల్ల కాలువలు పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. అడుగడుగునా రైతులను వేధిస్తున్న కాంగ్రెస్ కి ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి వేధిస్తున్న కాంగ్రెస్ ఓటమి అంచున ఉందన్నారు. తెలంగాణ బాగుండాలంటే బీఆర్ఎస్ మళ్లీ గెలిచి కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు.

# వెన్నుపోటు రాజకీయాలు జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య

## కులలాల మధ్య తగవులు పెఓట్టడం ఆయనకే చెల్లింది

## హోంమంత్రి అనితపై గుడివాడ వ్యాఖ్యలు దారుణం

## మాజీమంత్రి సోమిరెడ్డి ఘాటు విమర్శలు

**నెల్లూరు,**

వెన్నుపోటు పేరుతో ర్యాలీలు నిర్వహిస్తున్న జగన్ ముందుగా తన రాజకీయ చరిత్రను చూసుకోవాలని మాజీమంత్రి, టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మద్యనిషేధం సహా అన్ని హామీలు విస్మరించిన జగన్‌కు, కూటమి మేనిఫెస్టో గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టే కుట్రలు పారనివ్వకపోవడంతో కులాల మధ్య తగవులు పెట్టేందుకు సిద్ధమయ్యాడని ఆరోపించారు.జగన్‌కు దమ్మూధైర్యం ఉంటే డీఎస్సీలో అక్రమాలపై ఆధారాలతో చర్చకు రావాలని లోకేశ్ చేసిన సవాల్ స్వీకరించాలన్నారు. రొయ్యల ఫీడ్ కంపెనీలకు జగన్ కులం ఆపాదించడం సిగ్గుచేటన్నారు. అనితను రాజకీయంగా ఎదుర్కోలేక వైసీపీ నీచ రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. తమ ఇంట్లోనూ మహిళలు ఉన్నారనే విజ్ఞత మరిచి గొడ్డలి పార్టీ నేతలు మాట్లాడుతున్నారని అన్నారు.



అమర్నాథ్ వ్యాఖ్యలపై జగన్ రాష్ట్ర మహిళలకు, హోంమంత్రికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని కూడా వెన్నుపోటు పొడిచిన ఘనుడు జగన్ అని విమర్శించారు. రాష్ట్రంలో సామాజిక సామరస్యాన్ని దెబ్బతీయడానికి కుట్రలు చేస్తున్నారని, ఏదైనా సంఘటన జరిగితే.. దానికి కులం రంగు పులిమి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులాల మధ్య చిచ్చు పెట్టడమనేది జగన్ డీఎన్ఏలోనే ఉందని విమర్శించారు. కుల చిచ్చులో భాగంగానే గుడివాడ అమర్నాథ్ హోం మంత్రి అనితపై దిగజారుడు వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. అనితకు గుడివాడ అమర్నాథ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత మహిళ అనిత హోంమంత్రిగా ఎదగడాన్ని సహించడం లేదన్నారు. మహిళల పట్ల జగన్‌కు, గొడ్డలి పార్టీ నేతలకు ఉన్న గౌరవం ఏపాటిదో రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందని పేర్కొన్నారు. హోం మంత్రి అనితను రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిత్వ హననానికి పాల్పడటం దారుణమన్నారు. మహిళా నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ విమర్శలు విధానాలపై ఉండాలి కానీ వ్యక్తిత్వ హననానికి దిగడం వైసీపీ సంస్కృతికి నిదర్శమని అన్నారు. ప్రజాసమస్యలపై మాట్లాడలేని వారు వ్యక్తిగత దూషణలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు.

# సాయకృష్ణ అదృశ్యం కేసు

## విచారణాధికారిగా రాజమండ్రి ఎస్పీ

**విజయవాడ,**

నగరంలో సంచలనం రేపుతున్న రౌడీషీటర్ సాయికృష్ణ అదృశ్యం కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు విచారణాధికారిగా రాజమండ్రి ఎస్పీ నరసింహ కిషోర్‌ను అధికారులు నియమించారు. కేసుపై వస్తున్న ఆరోపణలు, ప్రజల్లో నెలకొన్న అనుమానాల నేపథ్యంలో ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. సాయికృష్ణ అదృశ్యంపై ఇప్పటికే పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో సాయికృష్ణను అదుపులోకి తీసుకున్న అనంతరం కనిపించకుండా పోయాడని.. అతడ్ని స్టేషన్లో లాకప్ డెత్ చేశారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజమండ్రి ఎస్పీ నరసింహ కిషోర్‌ను దర్యాప్తు అధికారిగా నియమిస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. గురువారం ఎస్పీ.. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. విచారణలో భాగంగా పలువురు పోలీసు సిబ్బందిని ప్రశ్నించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. సాయికృష్ణ అదృశ్యంపై తల్లి విజయలక్ష్మి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. 'సాయికృష్ణ బతికి ఉన్నాడో లేదో' తెలిపాలని కోరుతున్నారు. అంతేకాకుండా సాయికృష్ణ మిస్సింగ్ కేసులో స్థానిక పోలీసుల దర్యాప్తుపై కుటుంబసభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు జరిపించాలని కుటుంబసభ్యులు డిమాండ్ చేశారు.

# గ్యాస్ వినియోగదారులకు మెలిక

## 30లోగా కెవైసీ, బయోమెట్రిక్ చేసుకోవాలి




**న్యూఢిల్లీ,**

వంటగ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉజ్వల పథకం లబ్దిదారులతో పాటు సబ్సిడీ పొందుతున్న సాధారణ గ్యాస్ వినియోగదారులు కూడా జూన్ 30 లోగా తమ బయోమెట్రిక్ ప్రక్రియను కచ్చితంగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఈ గడువులోగా బయోమెట్రిక్ పూర్తి చేయని వారి ఖాతాల్లో సబ్సిడీ జమ కాకుండా నిలిపివేయనున్నారు. ఏడాదిగా ఈ-కేవైసీ ప్రక్రియ కొనసాగుతున్నా ఇంకా పూర్తి కాకపోవడంతో ఈ నెల 30లోపు పూర్తి చేయాలని కేంద్రం నిర్దేశించింది. ఒకవేళ జూన్ 30 గడువు దాటిన తర్వాత బయోమెట్రిక్ పూర్తి చేసుకుంటే.. ఆ తేదీ తర్వాత తీసుకునే సిలిండర్లకు మాత్రమే సబ్సిడీ లభిస్తుంది. గడువు ముగిసిన రోజు నుంచి బయోమెట్రిక్ పూర్తయ్యే మధ్య కాలంలో తీసుకునే సిలిండర్లపై సబ్సిడీని పూర్తిగా కోల్పోవాల్సి వస్తుందని కేంద్రం తన సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ మే 18న జారీ చేసిన ప్రకటన ప్రకారం.. బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి కాలేదనే నెపంతో వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ల సరఫరాను మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ నిలిపివేయకూడదు. అయితే, క్షేత్రస్థాయిలో అందుతున్న సమాచారం ప్రకారం.. బయోమెట్రిక్ పూర్తి చేయని వారికి సిలిండర్ల డెలివరీని ఆలస్యం చేయాలని లేదా నిలిపివేయాలని ఆయిల్ కంపెనీల నుంచి గ్యాస్ డీలర్లకు అనధికారిక ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరగడంతో, ఇటీవల జూన్ 7న సిలిండర్ ధరను రూ.29 మేర పెంచారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో సబ్సిడీ లేని గృహోపయోగ గ్యాస్ సిలిండర్ ధర రూ.994 పలుకుతోంది. కేంద్రం ఉజ్వల పథకం కింద ప్రతి సిలిండర్‌పై రూ.300 సబ్సిడీ ఇస్తుండగా, మిగిలిన అర్హులైన సాధారణ వినియోగదారుల బ్యాంక్ ఖాతాల్లో స్వల్ప మొత్తంలో సబ్సిడీ జమ అవుతోంది. మరోవైపు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తోంది. రాష్ట్రంలో సుమారు 1.26 లక్షలకు పైగా క్రియాశీలక గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. కేంద్ర మార్గదర్శకాల ప్రకారం ఇండియన్ ఆయిల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ కంపెనీలు బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకోని వారి వివరాలను రాష్ట్ర ప్రభుత్వాలతో కూడా పంచుకోనున్నాయి. గ్యాస్ కనెక్షన్ తీసుకున్నప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్కసారి కూడా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయని వారు వెంటనే తమ పరిధిలోని గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. జూన్ 30 లోగా ఈ పని పూర్తి చేసుకుంటేనే ఎలాంటి అంతరాయం లేకుండా సబ్సిడీ డబ్బులు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయి. గ్యాస్ కనెక్షన్లను ఆధార్‌తో అనుసంధానం చేయడంతో పాటు ముఖ గుర్తింపు, వేలిముద్రలు లేదా ఐరిస్ వంటి మూడు విధానాలతో ఎల్‌పీజీ వినియోగదారుల ఈ-కేవైసీని పూర్తి చేయనున్నారు. ఈ ప్రక్రియ కోసం వినియోగదారులే నేరుగా ఆయిల్ కంపెనీల మొబైల్ యాప్ ద్వారా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవచ్చు. గ్యాస్ ఏజెన్సీల డీలర్ల వద్ద ఈ-కేవైసీ పూర్తి చేసేందుకు కూడా అవకాశం కల్పించారు. కొన్ని గ్యాస్ ఏజెన్సీలు గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలోనే ఈ ప్రక్రియను పూర్తి చేస్తున్నాయి.

# రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు

## సునీల్ కుమార్ బెయిల్ పిటిషన్ విచారణ

## ఎప్పటిలోగా లొంగిపోతారో చెప్పాలన్న హైకోర్టు

## విచారణ నేటికి వాయిదా వేసిన కోర్టు

**అమరావతి,**

ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ నాయక్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఈ విచారణ సందర్భంగా హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. పార్లమెంట్ సభ్యుడిపై కస్టోడియల్ టార్చర్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక ఐపీఎస్ అధికారికి ముందస్తు బెయిల్ రక్షణగా మారకూడదని స్పష్టం చేసింది. ఈ విచారణ సందర్భంగా న్యాయస్థానం పిటిషనర్‌ను ఉద్దేశించి 'ఎప్పటిలోగా సరెండర్ అవుతారని ప్రశ్నించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధిపై కస్టోడియల్ టార్చర్ ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని పేర్కొంది. పార్లమెంట్‌పై దాడి చేసిన వ్యక్తులకు, ఒక పార్లమెంట్ సభ్యుడిని కస్టడీలో వేధించిన వారికి మధ్య పెద్ద తేడా లేదని కోర్టు అభిప్రాయపడింది. ఇలాంటి సంఘటనల్లో పాల్గొనకుండా ఒక సీనియర్ ఐపీఎస్ అధికారి తనను తాను నియంత్రించుకోవాల్సిన బాధ్యత ఉందని వ్యాఖ్యానించింది. ఎంపీని వేధింపులకు గురిచేయబోతున్నారని సునీల్ కుమార్ నాయక్‌కు ముందే తెలుసునని హైకోర్టు తెలిపింది. ఈ వ్యవహారంలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఆయన కీలక పాత్ర పోషించినట్లు ప్రాథమికంగా కనిపిస్తోందని పేర్కొంది. అందువల్ల ఆయన స్వచ్ఛందంగా వెళ్లి పోలీసుల ఎదుట సరెండర్ కావడం మంచిదని సూచించింది. ముందస్తు బెయిల్ కోరుతూ కొనసాగాలా, లేక సరెండర్ అయ్యే మార్గాన్ని ఎంచుకోవాలా అనే విషయంపై నిర్ణయం తీసుకుని కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశించింది. సునీల్ కుమార్ నాయక్ తరఫు న్యాయవాది స్పందిస్తూ, పిటిషనర్‌తో సంప్రదించి తదుపరి నిర్ణయాన్ని హైకోర్టుకు తెలియజేస్తామని చెప్పారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి కోర్టు ముందు తమ వాదనలు వినిపిస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తుది నిర్ణయం తీసుకోకుండా, కేసు విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. తదుపరి విచారణలో సునీల్ కుమార్ నాయక్ తరఫు నిర్ణయం, కోర్టు పరిశీలనలు కీలకంగా మారనున్నాయి.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ

## జర్నలిస్టులకు అవగాహన కార్యక్రమం

**హైదరాబాద్,**

జర్నలిస్టుల కోసం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ అంశంపై తెలంగాణ మీడియా అకాడమీ, తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ అధికారులతో ప్రత్యేక అవగాహన మరియు పరస్పర చర్చా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ఈ నెల 22వ తేదీ సోమవారం నాడు ఉదయం 11.00 గంటలకు మీడియా అకాడమీ ఆడిటోరియం, చాపెల్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్‌లో నిర్వహించబడుతుంది. ఈ సమావేశంలో ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ అధికారులు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, దాని లక్ష్యాలు, అమలు విధానం, ప్రజల భాగస్వామ్యం, ఓటరు నమోదు, సవరణలు తదితర అంశాలపై సమగ్రంగా వివరించనున్నారు. అలాగే జర్నలిస్టులు తమ సందేహాలను నేరుగా అధికారులను అడిగి నివృత్తి చేసుకునే అవకాశం కల్పించబడుతుంది. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 1.00 గంటలకు ముగియనుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన జర్నలిస్టులు తమ పేర్లను 20వ తేదీ మధ్యాహ్నం 1.00 గంటలలోపు వాట్సాప్ నంబర్ 7093600977 కు పంపి నమోదు చేసుకోవలసిందిగా కోరడమైనది. కార్యక్రమ నిర్వహణ సౌలభ్యం దృష్ట్యా, నిర్దేశిత గడువులోపు తమ పేర్లను నమోదు చేసుకున్న జర్నలిస్టులకు మాత్రమే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించబడుతుంది.

# అనుమానాస్పద స్థితిలో దంపతుల మృతి

**కుమ్రంభీం ఆసిఫాబాద్,**

కుమ్రం భీం జిల్లా ఆసిఫాబాద్ మండలంలో అనుమానాస్పద స్థితిలో దంపతులు మృతి చెందడం కలకలం సృష్టిస్తోంది. తుంపల్లి గ్రామపంచాయతీ కోసార గ్రామ పరిధిలోని భవానీ నగర్‌లో దారుణం చోటు చేసుకుంది. బానోత్ రాజు ,సునీత దంపతులు బుధవారం రాత్రి అనుమానాస్పదంగా మృతి చెందారు. ఇద్దరు దంపతులు కొడుకు, కోడలుతో కలిసి భవానీ నగర్‌లో జీవనం కొనసాగిస్తున్నారు. రాత్రి భోజనం చేసిన అనంతరం భార్యాభర్తలు ఇద్దరు ఇంటి బయట వరండాలో పడుకున్నారు. రాత్రి 3 గంటల ప్రాంతంలో కరెంట్ పోవడంతో కోడలు తమ చిన్న పాపను అత్త సునీత దగ్గర పడుకోబెట్టేందుకు వచ్చి నిద్ర నుంచి లేపే ప్రయత్నం చేయగా ఆమె నుంచి స్పందన రాకపోవడంతో చూడగా అప్పటికే ఇద్దరు మృతి చెందారు. గతంలో పీరీల విషయంలో గొడవలు జరిగాయని, తమ తల్లిదండ్రులను హత్య చేసి ఉంటారని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆసిఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రైవేట్ స్కూల్ ఫీజులను డిస్‌ప్లే చేయాలి

## పబ్లిక్ డొమైన్‌లో తప్పనిసరి ప్రదర్శించాలి

## అనాథ పిల్లలకు కూడా తల్లికి వందనం అమలు

## విద్యాశ్శాఖ అధికారలుతో సమీక్షలో మంత్రి లోకేశ

అమరావతి, ప్రైవేట్, అన్ ఎయిడెడ్ స్కూళ్ల అనుమతుల్లో అనవసర నిబంధనలు తొలగించాలని విద్యా,ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. ప్రైవేట్ స్కూళ్ల ఫీజులను బోర్డులపై, పబ్లిక్ డొమైన్‌లో తప్పనిసరిగా ప్రదర్శించాలని స్పష్టం చేశారు. అనాథ పిల్లలకు కూడా 'తల్లికి వందనం' పథకం ప్రయోజనాలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. గార్డియన్లు లేని పిల్లలకు జిల్లా కలెక్టర్ ద్వారా నిధుల పంపిణీపై దృష్టి సారించాలన్నారు. అనాథ పిల్లల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేసే విధానంపై ఆలోచన చేయాలన్నారు. ఇకపోతూ పీఎంశ్రీ నిధుల వినియోగంలో దేశంలోనే నంబర్-1గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పీఎంశ్రీ పథకంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. గురువారం విద్యాశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 844 స్మార్ట్ కిచెన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ వేగవంతం చేయాలన్నారు. మెగా పీటీఎం నాటికి విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీని పూర్తి చేయడమే లక్ష్యమన్నారు. 430 కేజీబీవీల్లో 1.06 లక్షల మంది బాలికలకు బంక్ బెడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. 53,180 బంక్ బెడ్స్ ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని లోకేశ్ ఆదేశించారు. ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీల్లో కూడా బంక్ బెడ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2.03 లక్షల మంది



విద్యార్థులకు కిట్ల పంపిణీ చేయాలన్నారు. తెలుగు అకాడమీ పుస్తకాలు త్వరలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయని లోకేశ్ వెల్లడించారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ద్వారా తెలుగు అకాడమీ పుస్తకాల విక్రయాలకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, హాజరు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కర్నూలు, అనంతపురం, మార్కాపురం, అల్లూరి, పోలవరం ప్రాంతాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల హాజరు 95 శాతానికి తగ్గకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతతో, పారదర్శకంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. మ్యాథ్స్, సైన్స్, తెలుగులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. మాతృభాష తెలుగును విస్మరించొద్దని ఉపాధ్యాయులకు మంత్రి సూచనలు చేశారు. బ్రిడ్జ్ కోర్సు మెటీరియల్ సిద్ధం చేసి విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. హైస్కూల్ విద్యార్థులకు క్రోమ్ బుక్స్‌తో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు.

# వర్షాలు సమృద్దిగా కురవాలని పూజలు

**ఆదిలాబాద్,**

ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం రాంపూర్‌లో ఆదివాసులు అకాడి పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామ సమీపంలోని శివారులో వన దేవతకు సాంప్రదాయ పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పశువులకు కొత్తగా చిగురించిన మేతను తినిపించారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని , పంట దిగుబడి రావాలని, మూగజీవాలకు, పశు కాపర్లకు విష జంతువుల నుంచి ఎలాంటి హాని కలుగకుండా రక్షణ కల్పించాలని వన దేవతకు వేడుకున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హెచ్ కె జంగు పటేల్, దేవారి రూప్ దేవ్, జగ్గేరావు, సీతారాం, దేవ్ రావు, పాండు, దాది రావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాజేష్

# సంపాదకీయం...

## వర్షాభావమైనా ఆహార భద్రతకు భరోసా


**ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయం దెబ్బతింటుందన్న భయాందోళనలు నెలకొన్నా మరోవైపు కేంద్రం వద్ద ప్రస్తుతం భారీగా ఆహారధాన్యాల నిల్వలు ఉండడంతో ఆహారభద్రతపై ఎలాంటి ఎల్‌నినో ప్రభావం ఉండబోదని కేంద్ర ప్రభుత్వం భరోసా ఇస్తోంది. అయితే ఈ నిల్వలను వృథా కాకుండా సరిగ్గా పంపిణీ, విక్రయాలు సాగించగలిగితేనే ధరలు అదుపులో ఉంటాయి. దీనికి ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ అనే పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడే వర్షాభావంతో దేశంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 200కు పైగా జిల్లాల్లో వ్యవసాయానికి ముప్పు వచ్చే పరిస్థితులు కమ్ముకొస్తున్నాయి. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉన్న 12 రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కూడా ఉన్నాయి. వర్షాలు సకాలంలో పడకపోవడంతో వరి వంటి నీటి అవసరాలపై ఎక్కువగా ఆధారపడే పంటల ఉత్పత్తికి ముప్పు ఏర్పడుతుంది. 122 మిలియన్ టన్నుల వరకు ఉండడం విశేషం. ఏడాది పొడుగునా వరి వినియోగానికి ఇవి సరిపోతాయి. మొత్తం నిల్వల్లో 68.43 మిలియన్ టన్నుల వరి, 53.41 మిలియన్ టన్నుల వరకు గోధుమలు ఉన్నాయి.**

ఈ భారీ నిల్వల్లో సుమారు 80 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందించాలంటే ఏటా 56 మిలియన్ టన్నులు అవసరం కాగా, ప్రస్తుత నిల్వలు దాదాపు రెండేళ్లపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఉచితంగా సరఫరా చేయడానికి సరిపోతాయి. అందువల్ల దేశానికి ఆహార భద్రతపై భరోసా లభిస్తోంది. ఎల్‌నినో ప్రభావం వల్ల సాధారణ వర్షపాతం నమోదు కాకపోయినా ప్రాథమిక ఆహార లభ్యతకు ఎలాంటి ఢోకా లేదు. ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ (ఒఎంఎస్ఎస్) ద్వారా గోధుమ, బియ్యం వంటి ఆహార ధాన్యాలను రాష్ట్ర ప్రభుత్వాలతోసహా భారీ సంఖ్యలో వినియోగదారులకు విక్రయించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలు తమ సంక్షేమ పథకాల కోసం ఎఫ్‌సిఐ నుండి నేరుగా ఆహార ధాన్యాలను కొనుగోలు చేయవచ్చు. ఆహార భద్రతను నిర్వహించడం, నిల్వలు వృథా కాకుండా చూడడం, మార్కెట్లో ధరలను అదుపులో ఉంచడం ఈ ఒఎంఎస్ఎస్ పథకం ఉద్దేశం. 2025 26లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 176.04 మిలియన్ టన్నులు కాగా, అంతకన్నా ఎక్కువగా 176.16 మిలియన్ టన్నుల ఉత్పత్తిని 2026 27లో సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందులో 123.15 మిలియన్ టన్నుల వరి, 8.4 మిలియన్ టన్నుల కాయధాన్యాలు, 28.92 మిలియన్ టన్నుల చమురు గింజలు, 13.56 మిలియన్ టన్నుల చిరుధాన్యాలు. 31.04 మిలియన్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి చేయాలని చూస్తున్నారు. అయితే ఆహార ధాన్యల సద్వినియోగానికి ఒఎంఎస్ఎస్ పథకానికి భారీ కేటాయింపులు అవసరమని, ఇథనాల్ (ఇంధనం) ఉత్పత్తి కోసం సబ్సిడీ ధరలో బియ్యం కోటా కేటాయింపును తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. దాటాలి!ాూఇజవతీఅంవఎవత్ ఇథనాల్ ఉత్పత్తి కోసం భారత ఆహార సంస్థ దగ్గర ఉన్న బియ్యాన్ని క్వింటాలుకు రూ. 2320 వంతున భారీ సబ్సిడీతో గతంలో ప్రభుత్వం కేటాయించింది. అయితే పెరుగుతున్న ఆహార భద్రత ఆందోళనలు, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో బియ్యం నిల్వలను కాపాడుకోవాలని, ధరల పెరగకుండా అదుపులో ఉంచడానికి ఈ కేటాయింపులు భారీగా తగ్గించాలని మాజీ అగ్రికల్చరల్ సెక్రటరీ సిరాజ్ హుస్సేన్ సూచించారు. అలాగే ప్రస్తుతం ప్రభుత్వం దగ్గర 4.5 మిలియన్ టన్నుల వరకు పప్పుధాన్యాల నిల్వలు ఉన్నాయి. వీటి ధరలను అదుపులో ఉంచడం చాలా అవసరం. ఇదిలా ఉండగా వాతావరణ శాఖ అంచనా ప్రకారం సాధారణ వర్షపాతం 62.1 మిమీ కాగా, జూన్ 15 వరకు 42.4 మిమీ వర్షపాతమే లభించింది. అంటే దేశం మొత్తం మీద 32 శాతం లోటు వర్షపాతం కనిపిస్తోంది. సాధారణంగా దీనిని ఎదుర్కోడానికి కేంద్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పరాకాష్ట ముఖ్యంగా పప్పు ధాన్యాల సాగు చాలా మందకొడిగా ప్రారంభమైంది. గత ఏడాదితో పోలిస్తే ఈ జూన్ 12 నాటికి పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం 43 శాతం తగ్గిపోయింది. కంది, మినుము, పెసర, వంటి పంటల విత్తనాలు విత్తడం భారీగా పడిపోయింది. కర్ణాటక, మహారాష్ట్రలోని పప్పుధాన్యాల ఉత్పత్తి అత్యధికంగా జరిగే కీలక ప్రాంతాల్లో రైతులు వరుణ కటాక్షం కోసం నిరీక్షిస్తున్నారు. జూన్ 12 వరకు కంది విత్తనాలను 0.09 లక్షల ఎకరాల్లో వేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ కంది సాగు విస్తీర్ణం 57 శాతం తక్కువ. మినుములు 0.27 లక్షల ఎకరాల్లో విత్తగా, గత ఏడాది ఇదే సమయానికి 0.35 లక్షల ఎకరాల్లో వేయడమైంది. అంటే 22 శాతం సాగు విస్తీర్ణం తగ్గింది. గత ఏడాది 1.54 లక్షల ఎకరాల్లో పెసర సాగు చేయగా, ఈ ఏడాది ఇప్పటికి 0.69 లక్షల ఎకరాల్లో విత్తారు. అంటే 55 శాతం సాగు విస్తీర్ణం తగ్గింది. కర్ణాటక ఈశాన్య ప్రాంతం, మహారాష్ట్రలో కొన్ని ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావం నెలకొంది. మహారాష్ట్ర లోని లాతూరు, సోలాపూర్, తెలంగాణ రాష్ట్రంలో బఠానీ పండిస్తారు. లాతూరులో కందిసాగు ఇంకా ప్రారంభం కాలేదు. కర్ణాటకలోని కలబుర్గిలో కొన్ని ప్రాంతాల్లో కొన్ని వారాల క్రితం వర్షాలు పడడంతో పెసర సాగు ప్రారంభించారు. అయితే నాటిన విత్తనాలు నిలదొక్కుకోడానికి వర్షాలు అవసరం.



అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# ఆట





## అల్జీరియాపై మెస్సి హ్యాట్రిక్ గోల్స్

ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సి తన సుదీర్ఘ కెరీర్‌లో మరో అద్భుతమైన చాప్టర్ యాడ్ చేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాను లీడ్ చేస్తూ అల్జీరియాపై 3-0 తేడాతో ఘనవిజయం సాధించడంలో మెస్సి కీ రోల్ ప్లే చేశాడు. 38 ఏళ్ల వయసులో మెస్సి వరల్డ్ కప్ హిస్టరీలోనే ఫస్ట్ ఎవర్ హ్యాట్రిక్ గోల్స్ సాధించి రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్ లో ఫస్ట్ హాఫ్ లో ఒక గోల్ కొట్టిన మెస్సి, సెకండ్ హాఫ్ స్టార్ట్ అయిన కొద్దిసేపటికే సింపుల్ టాప్-ఇన్ తో రెండో గోల్ చేశాడు. ఆ తర్వాత 76వ నిమిషంలో తన ట్రేడ్‌మార్క్ స్టైల్లో మూడో గోల్ పూర్తి చేసి హ్యాట్రిక్ నమోదు చేశాడు. దీంతో ఆరోహెడ్ స్టేడియంలో ఉన్న వేలాది మంది అర్జెంటీనా ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. మెస్సి కెరీర్‌లో ఇది 61వ హ్యాట్రిక్ కాగా అర్జెంటీనా తరపున 11వ హ్యాట్రిక్ కావడం విశేషం.

## థర్డ్ అంపైర్ వివాదస్పద నిర్ణయం

ఇండియా ఏ, అఫ్గానిస్తాన్ ఏ జట్ల మధ్య జరిగిన ఐదో ట్రై-సిరీస్ వన్డే మ్యాచ్ ఒక బిగ్ కాంట్రవర్సీకి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. టీమిండియా యంగ్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ అవుట్ విషయంలో థర్డ్ అంపైర్ ఇచ్చిన ఒక డెసిషన్ గ్రౌండ్‌లోనే కాకుండా సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపింది. అఫ్గాన్ ప్లేయర్ పట్టిన క్యాచ్ క్లియర్‌గా ఉన్నట్లు రిప్లైస్ లో కనిపించినా, థర్డ్ అంపైర్ మాత్రం బ్యాటర్‌కు ఫేవర్ గా నిర్ణయం తీసుకున్నాడు. బాల్ గ్రౌండ్‌కు తగిలిందనే సాకుతో నాటౌట్ అని ప్రకటించడంతో అఫ్గాన్ టీమ్ షాక్‌కు గురైంది. ఈ ఇన్సిడెంట్ జరిగినప్పుడు వైభవ్ సూర్యవంశీ ఇంకా పరుగుల ఖాతా కూడా తెరవలేదు. అఫ్గాన్ ఫీల్డర్ క్యాచ్ అందుకోవడంతో తను అవుట్ అయ్యానని ఫిక్స్ అయిన వైభవ్, అప్పటికే పిచ్ వదిలి బౌండరీ లైన్ వరకు వెళ్లాడు. కానీ జెయింట్ స్క్రీన్ పై థర్డ్ అంపైర్ గ్రీన్ లైట్ (నాటౌట్) ఫ్లాష్ చేయడంతో మళ్లీ క్రీజులోకి వెనక్కి వచ్చాడు. బాల్ కొంత భాగం నేలకు తగిలిందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని అంపైర్ చెప్పాడు. ఈ విచిత్రమైన డెసిషన్ చూసి మైండ్ బ్లాక్ అయిన అఫ్గానిస్తాన్ ఏ ప్లేయర్స్ ఆన్-ఫీల్డ్ అంపైర్ల దగ్గరకు వెళ్లి గట్టిగా ఆర్గ్యూ చేశారు. థర్డ్ అంపైర్ అసెస్‌మెంట్ అస్సలు ఫెయిర్‌గా లేదంటూ నెటిజన్లు సైతం సోషల్ మీడియాలో అంపైరింగ్ ప్రమాణాలపై ట్రోల్స్ స్టార్ట్ చేశారు. ఐపీఎల్ 2026 లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 776 రన్స్ చేసి ఆరెంజ్ క్యాప్ గెలిచిన ఈ 15 ఏళ్ల వండర్ కిడ్, లంక టూర్‌లో మాత్రం దారుణంగా తడబడుతున్నాడు. అఫ్గాన్‌తో మ్యాచ్‌లో థర్డ్ అంపైర్ పుణ్యమా అని ఒక లైఫ్ లైన్ దక్కినా దాన్ని వైభవ్ సరిగ్గా యూజ్ చేసుకోలేకపోయాడు. టోటల్ గా రెండు సార్లు బతికిపోయిన ఈ యంగ్ బ్యాటర్, కేవలం 38 రన్స్ మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. ఫరీదూన్ దావూద్‌జాయ్ వేసిన బాల్‌ను మిస్‌హిట్ చేసి కవర్ పాయింట్ లో ఉన్న ఖాలిద్ తనివాల్‌కు సింపుల్ క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. ఐపీఎల్ లో వరల్డ్ బెస్ట్ బౌలర్లను ఊచకోత కోయడంతో వైభవ్ పై ఫ్యాన్స్ పెట్టుకున్న ఎక్స్‌పెక్టేషన్స్ నెక్స్ట్ లెవెల్ లో ఉన్నాయి. కానీ టి20 నుంచి వన్డే ఫార్మాట్ కు మారే క్రమంలో తను తీవ్ర ఒత్తిడిని ఫేస్ చేస్తున్నాడు. పైగా శ్రీలంక ఏ టీమ్‌తో జరిగిన లాస్ట్ మ్యాచ్ లో కాంట్రవర్షియల్ సూపర్ ఓవర్ ముగిసిన తర్వాత లంక ప్లేయర్ తో వైభవ్ ఫిజికల్ అల్టెకేషన్ (భౌతిక గొడవ) కు దిగాడు. ఆ మ్యాచ్ లో ఇండియా ఏ టీమ్ ఓడిపోగా, వైభవ్ ప్రవర్తనపై విమర్శలు వచ్చాయి. ఇప్పుడు మళ్లీ అఫ్గాన్ మ్యాచ్ లో అంపైర్ నిర్ణయంతో వైభవ్ వార్తల్లో నిలిచాడు. ఈ సిరీస్ లో వైభవ్ తన టాలెంట్ కు తగ్గట్లు ఆడలేకపోవడం టీమ్ మేనేజ్‌మెంట్‌ను కూడా టెన్షన్ పెడుతోంది.




## అఫ్గాన్-ఏపై భారత్-ఏ ఘన విజయం

ముక్కోణపు వన్డే సిరీస్‌లో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్-ఏ అదరగొట్టింది. అఫ్గానిస్థాన్-ఏతో బుధవారం జరిగిన మ్యాచ్ సమష్టిగా రాణించిన భారత్-ఏ 101 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. స్పిన్ ఆల్‌రౌండర్ నిషాంత్ సింధు(4/31) నాలుగు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ భారీ విజయంతో ఈ ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత్‌కు ఫైనల్ బెర్త్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 319 పరుగుల భారీ స్కోర్ చేసింది. ప్రియాన్ష్ ఆర్య(42 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 58), తిలక్ వర్మ(75 బంతుల్లో 5 ఫోర్లతో 59), కుమార్ కుశాగ్ర(67 బంతుల్లో 5 ఫోర్లతో 58) హాఫ్ సెంచరీలతో రాణించగా.. వైభవ్ సూర్యవంశీ(28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 38), రుతురాజ్ గైక్వాడ్(31 బంతుల్లో 4 ఫోర్లతో 30), విప్రజ్ నిగమ్(20 బంతుల్లో 4 ఫోర్లతో 30) పర్వాలేదనిపించారు.



## ప్రైవేట్ ఫీజుల నియంత్రణ - విద్యా సంస్కరణలు

# రేవంత్ సర్కార్ సవాల్‌ను గెలువగలదా?

### ఆకునూరి నివేదికల నిశ్శబ్దం.. 10ం2పై వెనకడుగు మధ్య సామాన్యుడికి న్యాయం జరిగేనా!

రాష్ట్రంలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైందంటే చాలు, మధ్యతరగతి, పేద తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరిగెడతాయి. పుస్తకాలు, యూనిఫారాలు, డోనేషన్లు, డిజిటల్ క్లాస్‌రూమ్‌ల పేరిట ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీ అంతా ఇంతా కాదు. ఈ నేపథ్యంలో, ప్రైవేట్ పాఠశాలలు, విద్యాసంస్థల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేసేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కఠినమైన నిబంధనలు తీసుకురావాలని, స్కూళ్లను కేటగిరీలుగా విభజించి ఫీజులు ఖరారు చేయాలని అధికారులను ఆదేశించడం ఒక ఆశాజనకమైన పరిణామంగా కనిపించింది. దానికి తోడు, విద్యా రంగంలో సమూల మార్పులు చేయాలనే దృఢ సంకల్పంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా శాఖను మరెవరికీ ఇవ్వకుండా తన వద్దే ఉంచుకున్నారు. కానీ, విద్యా రంగాన్ని పట్టిపీడిస్తున్న ఈ దీర్ఘకాలిక సమస్యలకు అంత సులభంగా పరిష్కారం లభిస్తుందా? సీఎం స్వయంగా రంగంలోకి దిగినా ఫీజుల దోపిడీని నియంత్రించగలరా? క్షేత్రస్థాయిలో సంస్కరణల అమలు సాధ్యమేనా? అనే కోణంలో విశ్లేషిస్తే అనేక చేదు నిజాలు, కొత్త సవాలు నగ్నంగా కనిపిస్తున్నాయి.

**ఆకునూరి నివేదికలు ఏమయ్యాయి?**

తెలంగాణలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి, ప్రైవేట్ దోపిడీని అరికట్టడానికి విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి గారి నేతృత్వంలో నివేదికలు, సిఫార్సులు సిద్ధం చేయించిన సంగతి తెలిసిందే. విద్యా రంగంలోని లోపాలను ఎండగడుతూ, క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత ఆయన అందించిన ఆ కీలక నివేదికలు ఇప్పుడు ఏమయ్యాయనేది పెద్ద ప్రశ్నగా మారింది. ఆ సిఫార్సులు ఇప్పుడేమైనా బుట్ట దాఖలయ్యాయా లేక ఒత్తిళ్లకు లొంగి పక్కనబెట్టారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ప్రొఫెసర్ తిరుపతి రావు కమిటీ వంటి ఎన్నో కమిటీల నివేదికల లాగే ఇవి కూడా కేవలం కాగితాలకే పరిమితమైతే, సామాన్యుడికి భరోసా ఎక్కడి నుంచి లభిస్తుందని విద్యావేత్తలు ప్రశ్నిస్తున్నారు.

**10..2 విధానంపై వెనకడుగు.. మళ్లీ మొదటికొచ్చిన అడుగులు!**

దేశవ్యాప్తంగా అమలవుతున్న జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా, ఇంటర్మీడియట్ బోర్డును పాఠశాల విద్యలో విలీనం చేస్తూ.. కాలేజీ స్థాయి వరకు 10ం2 విధానాన్ని తీసుకువస్తామని ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. దీనివల్ల ప్రైవేట్ జూనియర్ కాలేజీల అక్రమ వసూళ్లకు, ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట పడుతుందని భావించారు. అయితే, అంతా సిద్ధమైంది అనుకున్న చివరి క్షణంలో ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం అకస్మాత్తుగా క్యాన్సిల్ (రద్దు) చేసింది. ఈ వెనకడుగు ఎప్పటి వరకు? మళ్లీ ఈ విధానాన్ని ఎప్పుడు తీసుకువస్తారు? అనే దానిపై ఎలాంటి స్పష్టత లేదు. ప్రభుత్వం తీసుకున్న ఈ యు-టర్న్ వల్ల విద్యా సంస్కరణల అడుగులు మళ్లీ మొదటికి వచ్చాయని విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. కార్పొరేట్ విద్యా శక్తుల ఒత్తిడి వల్లే ప్రభుత్వం ఈ వెనకడుగు వేసిందనే ప్రచారం కూడా బలంగా సాగుతోంది.

**కొత్త పబ్లిక్ స్కూళ్ల ప్రహసనం: ఆరుట్ల స్కూల్‌తో విద్యా వ్యవస్థ బాగుపడుతుందా?**

ఈ సమస్యలకు పరిష్కారంగా ప్రభుత్వం చెబుతున్న కొన్ని చర్యలు కూడా విమర్శలకు గురవుతున్నాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఆరుట్ల గ్రామంలో ఏదో ఒక్క తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ స్కూల్ పెట్టినంత మాత్రాన విద్యా వ్యవస్థ పూర్తిగా అభివృద్ధి సాధించినట్టు కాదని విద్యావేత్తలు గుర్తుచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వేలాది




మంది విద్యార్థులు నూతనంగా పాఠశాలల్లో చేరుతున్నారని, వారికి సరిపడా ప్రభుత్వ పబ్లిక్ స్కూళ్లు ప్రారంభించడం అసాధ్యమని వారు స్పష్టం చేస్తున్నారు. వచ్చే సంవత్సరం ఇంకొక స్కూల్ ప్రారంభిస్తారని, ఇదైనా విద్యా వ్యవస్థ సమస్యల నిర్మూలన అవుతుందో లేదో ఒకసారి ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రాజకీయ నాయకుల విద్యాసామ్రాజ్యాలు: ఒక బహిరంగ రహస్యం**

ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల ఫీజుల నియంత్రణ చట్టం లేదా 10ం2 లాంటి విద్యా సంస్కరణల అమలుకు అత్యంత ప్రధానమైన అడ్డంకి రాజకీయ నిఘా మరియు ప్రయోజనాల ఘర్షణ. రాష్ట్రంలో పార్టీ ఏదైనా, జెండా ఏదైనా... దాదాపు అన్ని రాజకీయపార్టీల అగ్రశ్రేణి నాయకులకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో ఏదో ఒక విద్యాసంస్థ ఉండటం ఇక్కడి బహిరంగ రహస్యం. అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, లేదా బీజేపీ, ఎమ్ ఐ ఎం అలా ఏ పార్టీని తీసుకున్నా, అందులోని కీలక నేతలు, వారి కుటుంబ సభ్యులు పెద్ద పెద్ద కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల గ్రూపులను నడుపుతున్నారు. మరికొందరు బినామీల పేర్లతో అత్యంత ఖరీదైన అంతర్జాతీయ పాఠశాలల్లో (ఇంటర్నేషనల్ స్కూల్స్) భారీ పెట్టుబడులు పెట్టారు. తమ సొంత విద్యాసామ్రాజ్యాల ఆర్థిక ప్రయోజనాలకు గండి కొట్టేలా ఉండే ఫీజు నియంత్రణ చట్టాన్ని, లేదా బోర్డుల విలీనాన్ని ఈ నాయకులు ఎంతవరకు స్వాగతిస్తారు? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చట్టాలు చేసినా, స్వపక్ష, విపక్ష నేతల ఒత్తిళ్లను అధిగమించి అధికారులు వాటిని ఎంతవరకు అమలు చేయనిస్తారు? అనేదే ఇక్కడ అసలైన మిలియన్ డాలర్ల ప్రశ్న.

**రేవంత్ రెడ్డి ముందున్న అసలైన పరీక్ష**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేట్ యాజమాన్యాల రాజకీయ పలుకుబడిని, నేపథ్యాలను చూడకుండా కఠినంగా ముందుకు వెళ్లాలని, చదువు వ్యాపారంగా మారకూడదని అధికారులకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. పాఠశాలలను మూడు కేటగిరీలుగా విభజించి, ఆన్‌లైన్ ద్వారానే ఫీజులు వసూలు చేసేలా నిబంధనలు పెట్టాలని భావించడం మంచి వ్యూహమే. కానీ, విద్యా శాఖను తన వద్దే ఉంచుకున్న రేవంత్ రెడ్డి గారికి ఇప్పుడు అసలైన పరీక్ష ఎదురవుతోంది. ఈ నిబంధనల కొరడా మరియు సంస్కరణల ప్రభావం సొంత పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేల విద్యాసంస్థలపై పడాల్సి వచ్చినప్పుడు ప్రభుత్వం ఏ మేరకు వెనకడుగు వేయకుండా నిలబడుతుందనే దానిపైనే ఈ చట్టాల భవితవ్యం ఆధారపడి ఉంటుంది.

**సామాన్యుడికి న్యాయం జరగాలంటే..**

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ, విద్యా సంస్కరణలు అనేవి కేవలం చట్టాలకు సంబంధించిన అంశాలు కావు; ఇవి లక్షలాది మంది సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రుల జీవితాల సమస్య. ప్రభుత్వం నిజంగా ఈ ఫీజుల దోపిడీకి శాశ్వతంగా చెక్ పెట్టాలనుకుంటే, రాజకీయ ప్రయోజనాలను మరియు పార్టీల బేధాలను పూర్తిగా పక్కనపెట్టాల్సి ఉంటుంది. ఆకునూరి మురళి గారి నివేదికలను దుమ్ము దులిపి వెలుగులోకి తెచ్చి, ఆగిపోయిన 10ం2 విధానంపై స్పష్టమైన ముందడుగు వేయాలి. ఏ రాజకీయ నాయకుడి ఒత్తిడికి తలొగ్గకుండా, ఉక్కుపాదంతో నిబంధనలను అమలు చేసినప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది. జీవోలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కఠినంగా అమలు కాకపోతే, ఈసారి కూడా కార్పొరేట్ శక్తుల చేతిలో సామాన్య

# భూవివాదాలు లేని తెలంగాణే లక్ష్యం

### రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రాష్ట్రంలో భూ సమస్యలు, భూవివాదాలు లేని తెలంగాణను నిర్మించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని దశలవారీగా ప్రారంభించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శుక్రవారం రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలలో తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల నుంచి డెబ్బై గ్రామాల చొప్పున మొత్తం 2,240 గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది అతని జీవనాధారమని మంత్రి పేర్కొన్నారు. ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. తెలంగాణను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఈ రీసర్వే కార్యక్రమం ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో 1936 నాటి నిజాం కాలం నాటి సర్వే రికార్డులే ప్రధాన ఆధారంగా ఉన్నాయని, కాలక్రమేణా భూముల విభజనలు, ఉపసంఖ్యలు పెరగడం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దులు మారడం వల్ల అనేక ప్రాంతాల్లో భూముల అసలు హద్దులపై స్పష్టత లేకుండా పోయిందని, ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం సమగ్ర రీసర్వేకు శ్రీకారం చుట్టిందని స్పష్టం చేశారు. భూ వివాదాల పరిష్కారంలో భాగంగా రాష్ట్రంలో నిజాం కాలం నుంచి నక్షాలు లేని 378 గ్రామాలను గుర్తించామని, వాటిలో ఇప్పటికే ఐదు గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి భూదార్ నంబర్లు కేటాయించి నట్లు మంత్రి తెలిపారు. మిగిలిన 373 గ్రామాల్లో కూడా రోవర్స్ వంటి ఆధునిక సాంకేతికతతో సర్వే పనులు వేగంగా కొనసాగు తున్నాయని చెప్పారు. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు పూర్తిగా స్వస్తి పలుకుతూ డిజిటల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్, రోవర్స్, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్, క్యూజీఐఎస్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో భూముల సర్వే నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఇప్పటికే 411 రోవర్స్ కొనుగోలు చేయగా, త్వరలోనే మరో 400 రోవర్స్ కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. భూముల రీసర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూకమతానికి ఖచ్చితమైన హద్దులను నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆధార్ కార్డు తరహాలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపుగా భూదార్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. అత్యాధునిక సాంకేతికత ద్వారా సేకరించిన సమాచారాన్ని భద్రపరిచి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం అవి 2 కోట్ల 29 లక్షలకు పెరిగాయని, రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూదార్ నంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించిందన్నారు. ఈ రీసర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన మానవ వనరులను ప్రభుత్వం సమకూర్చిందని, 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి లైసెన్సులు జారీ చేశామని మంత్రి వివరించారు. భూవి స్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి నలుగురు నుండి ఆరుగురు సర్వేయర్లను నియమించామని, రాష్ట్రంలోని రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భూముల రీసర్వే పూర్తయిన తర్వాత ప్రతి కమతానికి ఖచ్చితమైన సరిహద్దులు, ప్రత్యేక పటాలు సిద్ధమవుతాయని, తద్వారా భూ యాజమాన్యంపై ఎలాంటి వివాదాలకు తావు ఉండదన్నారు. భూ భారతి చట్టం ద్వారా సాగు భూముల రిజిస్ట్రేషన్లకు సర్వే పటం తప్పనిసరి చేసిన నేపథ్యంలో రీసర్వే ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రక్రియలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా మారనున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.



## నిందితుల్ని వదిలిపెట్టం..

### అయోధ్య రామమందిరం విరాళాల స్కాంపై యూపీ సీఎం యోగి వార్నింగ్

ఉత్తర ప్రదేశ్, అయోధ్యలోని రామ మందిరంలో విరాళాలకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు వెల్లడైన సంగతి తెలిసిందే. ఈ అంశంపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. నిందితులు ఎలాంటివారైనా, ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని సీఎం హెచ్చరించారు. యోగి ఆదిత్యనాథ్ శుక్రవారం అయోధ్యలో పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. రామ భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ప్రజలు ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని ఆయన కోరారు. అలాగే, ఈ అంశంపై సిట్ దర్యాప్తు జరుపుతోందని, దీనికి సంబంధించి ఎవరివద్దనైనా ఆధారాలుంటే సిట్‌కు సమర్పించాలని ఆయన సూచించారు. ఆలయ ట్రస్ట్ వినతి మేరకు ఈ అంశంపై దర్యాప్తు జరిపేందుకు సిట్ ఏర్పాటు చేశామని, ఈ అంశంలోని విషయాల్ని సిట్ వెలుగులోకి తెస్తుందని భావిస్తున్నామని యోగి అన్నారు. భక్తులు కూడా ఆలయంపై జరుగుతున్న అనేక దుష్ప్రచారాలను నమ్మకుండా సహనంతో ఉండాలని, ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నాలకు దూరంగా ఉంటూ, రాముడికి సంబంధించి గౌరవం, సహనం కలిగి ఉండాలని భక్తులను కోరారు. రామాలయ ఉద్యమాన్ని కాంగ్రెస్, ఎస్పీలు అడ్డుకుంటున్నాయని, గత ప్రభుత్వాలు రామ భక్తులకు, కర సేవకులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకున్నారని యోగి గుర్తు చేశారు. గతంలో అయోధ్యలో రామాలయ నిర్మాణాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ఇక్కడి ఆలయంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు నటిస్తోందని, ఇది ఆ పార్టీ ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనం అన్నారు. రామాలయ ఉద్యమాన్ని కూడా కోర్టులో కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందన్నారు. రామభక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయంటున్న సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) గతంలో కరసేవకులపై కాల్పులు జరపాలంటూ ఆదేశించిందని, జై శ్రీరామ్ అన్నవారిపై దళాల్ని ప్రయోగించిందంటూ యోగి విమర్శించారు. అయోధ్యలోని రామ మందిరానికి వచ్చిన విరాళాల విషయంలో అవకతవకలు, అక్రమాలు జరిగాయనే విషయం తాజాగా వెల్లడైంది. భక్తులు సమర్పించిన కానుకలు దేవాలయానికి చెందకుండా కొందరు సిబ్బంది కాజేశారని తేలింది. దీనిపై ప్రస్తుతం సిట్ దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ విషయంలో కొన్ని ప్రాథమిక ఆధారాలు కూడా లభించాయి.



## రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి : ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

ఇష్టారాజ్యంగా భూ విక్రయాలకు పాల్పడుతూ హైకోర్టు చేతిలో మొట్టికాయలు తింటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్‌కు ఉన్న విలువలు రేవంత్ రెడ్డికి లేవని, సీఎం వ్యవహారం రియల్ ఎస్టేట్ వ్యాపారులు సిగ్గుపడే విధంగా ఉందని విమర్శించారు. సీఎం అనే పదాన్ని తీసేసి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అని మార్చు కోవాలని సూచించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో బెదిరించి ప్రయివేటు భూములు లాక్కుంటున్నారని ఆరోపించారు. హిల్ట్ పాలసీ దేశంలో అతి పెద్ద భూ కుంభకోణమని పేర్కొన్నారు. హిల్ట్ పేరుతో 6 లక్షల కోట్ల రూపాయల దందా చేస్తున్నారని పేర్కొన్నారు. హిల్ట్ పాలసీపై ఛార్జ్ షీట్ రిలీజ్ చేస్తామని హెచ్చరించడంపై మండిపడ్డారు. పేద ప్రజలు బంజారాహిల్స్‌లో ఉండవద్దా...? అంటూ ప్రశ్నించారు. ఏసీబీ ఆఫీసు ముందు ఉన్న భూమిని వేలానికి పెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్‌ది ప్రజా పాలన కాదు. ప్రజా దోపిడీ పాలన ని విమర్శించారు. కేంద్రం కోటా ప్రకారమే ధాన్యం కొంటామని చేసిన ప్రకటనను రైతులు రోడ్ల మీదకు రాకముందే ప్రభుత్వం ఇచ్చిన స్టేట్మెంట్ ను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.




## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా :ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 కింద రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఆస్పిరేషన్ టాయిలెట్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఆధునిక సౌకర్యాలతో ఈ టాయిలెట్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.

**మొక్కలు నాటిన ఎమ్మెల్యే**

వనమహోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో ఎమ్మెల్యే వేముల వీరేశం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి



ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడంతో పాటు పచ్చదనం, పరిశుభ్రత పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాస్, కౌన్సిలర్లు కుక్కల మోహన్, ఏర్పుల పరమేశ్, బొబ్బలి సందీప్ రాత్రెడ్డి, దేశపాక లతా రాజేష్, కో-ఆప్షన్ సభ్యులు బెల్లి సత్తయ్య, పాటి మాధవరెడ్డి, ఎస్.కే. ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# టిమ్స్ కోసం ఉస్మానియా, గాంధీ, నిమ్స్ ఖాళీ..

## 180 మంది వైద్యుల డిప్యుటేషన్‌తో సూపర్ స్పెషాలిటీ సేవలకు బ్రేక్!



సనత్‌నగర్‌లో త్వరలో ప్రారంభంకానున్న టిమ్స్ ఆసుపత్రి కోసం ప్రభుత్వం ఎలాంటి కొత్త నియామకాలు చేపట్టకుండా, నగరంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా, గాంధీ, నిమ్స్ ఆసుపత్రుల నుండి ఒకేసారి 180 మంది వైద్యులను డిప్యుటేషన్‌పై బదిలీ చేసింది. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అత్యవసర ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త ఆసుపత్రిని ప్రారంభించడం కోసం నిత్యం వేలాది మంది పేద రోగులకు దిక్కైన ప్రధాన వైద్య సంస్థల నుండి పెద్ద సంఖ్యలో డాక్టర్లను తరలించడంపై ఇప్పుడు సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.డీఎంఈ జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం, బదిలీ అయిన వారిలో 98 మంది ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండగా, 82 మంది సీనియర్ రెసిడెంట్లు ఉన్నారు. వీరందరినీ జూన్ 18వ తేదీనే పాత విధులకు సంబంధించి రిలీవ్ చేయడమే కాకుండా, 19వ తేదీ ఉదయంకల్లా కొత్తగా ఏర్పాటు చేసిన టిమ్స్ ఆసుపత్రిలో విధుల్లో చేరాలని ఉన్నతాధికారులు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా, కొత్త రిక్రూట్‌మెంట్ చేయకుండా కీలక నిపుణులను ఇలా ఒకేసారి తరలించడం పట్ల వైద్యవర్గాల నుండి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యంగా ఉస్మానియా, గాంధీ, నిమ్స్ ఆసుపత్రుల నుండి సీనియర్ నిపుణులను బదిలీ చేయడం వల్ల ఆయా సంస్థల్లో రోగులకు అందుతున్న కీలకమైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే పేద రోగులకు అత్యవసర చికిత్సలు అందించే ఈ మూడు ప్రధాన ఆసుపత్రుల్లో హఠాత్తుగా డాక్టర్ల కొరత ఏర్పడటంతో, ఇప్పటికే అక్కడ వైద్య సేవలపై ప్రతికూల ప్రభావం పడటం ప్రారంభమైందని రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అల్లు అర్జున్‌కు కోర్టు షాక్..

## హాజరు మినహాయింపు పిటిషన్ తిరస్కరణ!

ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్‌కు న్యాయస్థానంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నాంపల్లి కోర్టు జారీ చేసిన సమన్లపై స్పందించిన ఆయన, కోర్టుకు వ్యక్తిగతంగా హాజరవడం నుండి తనకు మినహాయింపు ఇవ్వాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. ప్రస్తుతం తాను సినిమా షూటింగ్ నిమిత్తం ముంబైలో బిజీగా ఉన్నానని, అందువల్ల ఈ నెల 22వ తేదీ సోమవారం నాడు కోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కాలేనని అల్లు అర్జున్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తనకు వ్యక్తిగత హాజరు నుండి మినహాయింపు ఇవ్వాలని, వీడియో కాన్ఫరెన్స్ లేదా వర్చువల్ విధానం ద్వారా విచారణకు హాజరయ్యేలా అనుమతించాలని ఆయన కోర్టును కోరారు.



అల్లు అర్జున్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను శనివారం పరిశీలించిన నాంపల్లి కోర్టు, అందుకు అనుమతించేందుకు నిరాకరించింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవు తానన్న విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం పూర్తిగా కొట్టేసింది. ఈ ప్రతిష్టాత్మక కేసులో పోలీసులు దాఖలు చేసిన చార్జ్ షీట్‌లో అల్లు అర్జున్ 11వ నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే.కోర్టు ఈ పిటిషన్‌ను కొట్టేయడంతో, పూర్వపు ఆదేశాల ప్రకారం ఈ నెల 22వ తేదీ సోమవారం నాడు నాంపల్లి కోర్టులో అల్లు అర్జున్ ఖచ్చితంగా వ్యక్తిగతంగా హాజరు కావాల్సిందేనని స్పష్టమవుతోంది. ఆయనతో పాటు ఈ కేసులో నోటీసులు అందుకున్న సంధ్య థియేటర్ యాజమాన్యం, మిగతా 19 మంది నిందితులు కూడా అదే రోజు న్యాయస్థానం ముందుకు రానున్నారు. ఒకేసారి ఇంత మంది ప్రముఖులు కోర్టుకు హాజరు కానుండటంతో సోమవారం నాడు నాంపల్లి కోర్టు పరిసరాల్లో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

# జూన్ 23న రాష్ట్రవ్యాప్త పాఠశాలల బంద్.. ఏబీవీపీ పిలుపు

తెలంగాణలోని విద్యార్థుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ప్రైవేట్ విద్యాసంస్థల ఆర్థిక దోపిడీకి నిరసనగా జూన్ 23వ తేదీన రాష్ట్రవ్యాప్త పాఠశాలల బంద్‌కు అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పిలుపునిచ్చింది. వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖను తన వద్దే ఉంచుకుని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సింది పోయి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారని ఆయన ఆరోపించారు.రాష్ట్రంలో రేషనలైజేషన్ పేరుతో సుమారు 23 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని, ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని రాంబాబు డిమాండ్ చేశారు. విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి




పాల్పడుతున్న కార్పొరేట్ యాజమాన్యాలకు ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరుస్తోందని ఎద్దేవా చేశారు. ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టేందుకు తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. అలాగే విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు దక్కాల్సిన 25 శాతం ఉచిత సీట్ల నిబంధనను ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించిందని విమర్శించారు. ఒకే అనుమతి పేరుతో పలు బ్రాంచ్‌లు నిర్వహిస్తూ వ్యాపార కేంద్రాలుగా మారిన విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని, విద్యా సంవత్సరం ప్రారంభమై రోజులు గడుస్తున్నా ఇంతవరకు విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు అందించక పోవడం ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని రాంబాబు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను, అలాగే పర్యవేక్షణకు కీలకమైన మండల విద్యాధికారి (ఎంఈఓ), జిల్లా విద్యాధికారి (డీఈఓ) పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# సింగరేణి భరోసా కార్యక్రమంలో ఉద్రిక్తత

## ఓపెన్ కాస్ట్ సందర్శనకు వెళ్తున్న బీజేపీ నేతల అడ్డగింత.. పలువురు ప్రజాప్రతినిధుల అరెస్టు!

**అర్జున్ సమాచారం జూన్ 19 మంచిర్యాల ప్రతినిధి:**



మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ బహిరంగ గనిని సందర్శించేందుకు బయలుదేరిన భారతీయ జనతా పార్టీ ప్రజాప్రతినిధులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత



నెలకొంది. సింగరేణిలో జరుగుతున్న అవకతవకలను ప్రజలకు తెలియజేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న "సింగరేణి భరోసా" కార్యక్రమంలో భాగంగా శాసన సభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పర్యటన చేపట్టారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, పాల్వాయి హరీశ్ బాబు, పైడి రాకేష్ రెడ్డి, రామారావు పటేల్, ధనపాల్ సూర్యనారాయణ గుప్తా, శాసన మండలి సభ్యుడు చిన్నమైల్ అంజి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తదితరులు శ్రీరాంపూర్ బహిరంగ గనికి వెళ్లేందుకు ప్రయత్నించారు.అయితే భద్రతా కారణాలను చూపుతూ పోలీసులు వారిని మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు. దీంతో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో తోపులాట జరిగింది. అనంతరం పలువురు శాసన సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనికి నిరసనగా పార్టీ శ్రేణులు పోలీసు వాహనాల ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణిలో జరుగుతున్న అక్రమాలను వెలుగులోకి రానీయకుండా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బహిరంగ గనుల వద్ద వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా అడ్డుకోవడం వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో జరుగుతున్న అవినీతి వ్యవహారాలపై పూర్తి స్థాయిలో విచారణ జరగాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ వైఖరికి నిరసనగా తమ పోరాటం కొనసాగుతుందని, ప్రజల ఆస్తులను కాపాడే వరకు వెనక్కి తగ్గబోమని నాయకులు స్పష్టం చేశారు. ఘటనతో శ్రీరాంపూర్ ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# విద్యార్థులకు సర్కార్ గుడ్‌న్యూస్..

## 22 రకాల వస్తువులతో యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్స్!




తెలంగాణలో విద్యా, క్రీడా రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ప్రతిష్ఠాత్మక 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్' పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం (జూన్ 19) హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు), గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు చెందిన సుమారు 15 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు చదువుకునే సంస్థల స్వభావాన్ని బట్టి వారి అవసరాలకు అనుగుణంగా కిట్లను రూపొందించారు. గురుకుల విద్యార్థులకు 22 రకాల వస్తువులు, హాస్టల్ విద్యార్థులకు 10 రకాల వస్తువులు, డే స్కాలర్లకు 7 రకాల విద్యా సామగ్రిని అందించనున్నారు.అదే వేదికపై రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన రూ.50.73 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు గవర్నర్ ఎస్.పీ. శుక్లాతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. రూ.36.65 కోట్లతో వివిధ జిల్లాల్లో మినీ స్టేడియంల నిర్మాణం, స్టేడియాల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. షాద్‌నగర్‌లో రూ.10 కోట్లతో మినీ స్టేడియం, సంగారెడ్డిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియం ఆధునీకరణ, నారాయణపేట, వనపర్తి, కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో పలు క్రీడా మౌలిక వసతుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.అలాగే రూ.14.08 కోట్ల వ్యయంతో గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియాల్లో బాలబాలికల కోసం ప్రత్యేక క్రీడా అకాడమీలను ప్రారంభించారు. ఫిఫా-ఏఐఎఫ్ఎఫ్ తెలంగాణ టాలెంట్ అకాడమీ, అథ్లెటిక్స్ అకాడమీ, హాకీ అకాడమీ, ఫుట్‌బాల్ అకాడమీ, హ్యాండ్‌బాల్ అకాడమీలు అందుబాటులోకి వచ్చాయి.పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి సదుపాయాలు కల్పించడమే కాకుండా, గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్య, క్రీడలు రెండింటినీ సమానంగా ప్రోత్సహిస్తూ తెలంగాణను దేశంలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు ముఖ్యమంత్రి.

# చార్మినార్‌లో హెచ్-ఫాస్ట్ దాడి..

# కల్తీ ఆహార పదార్థాలు స్వాధీనం

నగరంలో ఆహార కల్తీ, అసురక్షిత ఆహార పద్ధతులపై అధికారులు నిఘా తీవ్రం చేశారు. ప్రజారోగ్యానికి ముప్పు కలిగిస్తున్న ముఠాలపై నిరంతర నిఘాలో భాగంగా, హెచ్-ఫాస్ట్ అంటే హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీమ్ బృందం, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్‌తో కలిసి చార్మినార్‌లోని హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నిర్వహిస్తున్న ఒక ఫాస్ట్ ఫుడ్ గోదాముపై ఆకస్మిక దాడి నిర్వహించింది. నమ్మకమైన సమాచారం మేరకు చార్మినార్‌లోని పంచ్ మొహల్లా, న్యూ లాడ్ బజార్ ప్రాంతంలో ఉన్న మెసర్స్ అల్ అక్బర్ ఫాస్ట్ ఫుడ్ అండ్ గోడౌన్ ప్రాంగణాన్ని అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు కలిగించే విధంగా అత్యంత అపరిశుభ్రమైన, ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఆహార పదార్థాలను తయారు చేయడం, నిల్వ చేయడం జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. సదరు సంస్థ ఎలాంటి నిర్బంధ ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేకుండానే ఈ అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తోందని తనిఖీల్లో తేలింది.అంతేకాకుండా వంటకాల్లో నిషేధించబడిన, కృత్రిమ రసాయన ఆహార రంగులైన ఎంఎస్కే లయన్ గ్రీన్ మరియు రాస్ప్‌బెర్రీ రెడ్‌లను విచ్చలవిడిగా ఉపయోగిస్తున్నట్లు కనుగొన్నారు. పాడైపోయిన, కాలం చెల్లిన ప్రమాదకరమైన వంట నూనెను పదే పదే వాడటంతో పాటు, నీటి నాణ్యత నియంత్రణ చర్యలు, నీటి విశ్లేషణ ధృవీకరణ పత్రాలు ఏవీ అక్కడ లేవని అధికారులు స్పష్టం చేశారు. విపరీతమైన అపరిశుభ్ర వాతావరణం, ఈగలు, కీటకాల నియంత్రణ లేకపోవడం వంటి తీవ్ర లోపాలను గుర్తించిన అధికారులు, అక్కడి నుండి సుమారు 110 కిలోల తయారు చేసిన ఫ్రైడ్



చికెన్, ఒక్కొక్కటి 15 లీటర్ల చొప్పున ఉన్న 6 టిన్నుల వంట నూనెతో పాటు కృత్రిమ రసాయన ఆహార రంగులను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇద్దరు బాధ్యులను అధికారులు అదుపులోకి తీసుకున్నారు.ఇలాంటి కల్తీ, అపరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల వినియోగదారులు తీవ్రమైన ఆరోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. దీనివల్ల ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, విరేచనాలు, జీర్ణశయాంతర ఇన్ఫెక్షన్లు తలెత్తుతాయని తెలిపారు. ముఖ్యంగా పదే పదే వాడిన నూనెను ఉపయోగించడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు వస్తాయని, కృత్రిమ ఆహార రంగుల వల్ల అలర్జీలు, విషపూరితం కావడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇది కాలేయం దెబ్బతినడానికి మరియు మొత్తం ఆరోగ్యంపై ప్రభావం చూపే తీవ్రమైన వ్యాధుల ముప్పు పెరగడానికి కారణమవుతుందని వివరించారు.నిందితులు ఈ అసురక్షిత పద్ధతులను దాచిపెట్టి, వినియోగదారులకు కల్తీ ఆహారాన్ని సరఫరా చేయడం ద్వారా ప్రజారోగ్యాన్ని ప్రమాదంలో పడేసి చట్టవిరుద్ధంగా లాభపడ్డారని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్, 2006 మరియు ఇతర సంబంధిత చట్టాల నిబంధనల ప్రకారం హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నిందితులను, స్వాధీనం చేసుకున్న సామగ్రిని హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు అప్పగించారు. ఆహార కల్తీపై హైదరాబాద్ సిటీ పోలీస్ ఎల్లప్పుడూ జీరో-టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తుందని, పౌరులు కేవలం లైసెన్స్ పొందిన సంస్థల నుండి మాత్రమే ఆహారాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలుకు ముందు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్‌ను తనిఖీ చేసుకోవాలని, కృత్రిమ రంగులు కలిపిన లేదా అనుమానాస్పద ఆహార పదార్థాలను నివారించాలని కోరారు. అసురక్షిత ఆహార పద్ధతులపై అధికారులకు ఫిర్యాదు చేయాలనుకునే వారు టోల్-ఫ్రీ నంబర్ 8712661212 ను సంప్రదించాలని, ఆహార భద్రత మరియు ప్రజారోగ్యాన్ని కాపాడటంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని అధికారులు విజ్ఞప్తి చేశారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక







# లక్ష్మి పాత్ర ఓ సవాలు

'ఇందులో నా పాత్ర పేరు లక్ష్మి. పక్కింటి అమ్మాయిలా సహజంగా అనిపించే పాత్ర. మేకప్ లేకుండా నటించాను. భర్తకు ప్రతి విషయాల్లోనూ సపోర్ట్‌గా నిలిచే ఓ చక్కటి గృహిణి పాత్ర నాది. నా రియల్ లైఫ్‌కి పూర్తి వ్యతిరేకమైన ఈ తరహా పాత్ర చేయడం నిజంగా నాకొక ఛాలెంజే' అని కథానాయిక రాశీసింగ్ అన్నారు. వడ్డే నవీన్ హీరోగా నటించి, నిర్మించిన చిత్రం 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'. కమల్‌తేజ నార్ల దర్శకుడు. ఈ నెల 19న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా గురువారం రాశీసింగ్ హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. 'వడ్డే నవీన్ హీరో అని తెలిశాక, ఆయన నటించిన సినిమాలపై సెర్చ్ చేశాను. నిజంగా ఆ హిట్స్ చూసి షాక్ అయ్యాను. 'యాక్టింగ్‌కి ఇంత గ్యాప్ ఇచ్చారెందుకు?' అని ముందుగా నేనే ఆయన్ను అడిగాను. నవీన్ నిజంగా చాలా ఇంటలెక్చువల్. ఆయన దగ్గర వరల్డ్ నాలెడ్జ్ ఎక్కువగా ఉంటుంది. కానీ సోషల్ మీడియాకు మాత్రం ఆయన దూరం. నేనే బలవంతంగా ఇన్‌స్టా అకౌంట్ ఓపెన్ చేయించాను. ఈ సినిమాలో ఆయన పాత్ర చాలా కొత్తగా ఉంటుంది' అని తెలిపింది రాశీసింగ్. దర్శకుడు కమల్‌తేజ్ పూర్తి క్లారిటీ ఉన్న దర్శకుడని, అనుకున్న అవుట్‌పుట్ వచ్చేవరకూ తను రాజీ పడడని, ఆయనతో జర్నీ చాలా స్మూత్‌గా ఉంటుందని, రీసెంట్‌గా సినిమా మొత్తం చూశానని, అద్భుతంగా అనిపించిందని, ముఖ్యంగా క్లైమాక్స్ ట్విస్ట్ సూపర్ అని రాశీసింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం 'గాసిప్' అనే ఓటీటీ సినిమా చేస్తున్నట్టు, మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నట్టు రాశీసింగ్ తెలిపింది.

# 'కల్కి-2'లో కీలక పాత్ర?



'కల్కి 2' షూటింగ్ భాగ్యనగరంలో గప్‌చుప్‌గా జరిగిపోతున్నది. ప్రభాస్ లేని సన్నివేశాలను దర్శకుడు నాగ్‌అశ్విన్ తెరకెక్కిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. అలియాభట్ ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నారట. ప్రస్తుతం ఆమెకు చెందిన సన్నివేశాలనే నాగ్‌అశ్విన్ చిత్రీకరిస్తున్నట్టు తెలిసింది. 'కల్కి 2898ఏడీ'లో దీపికా పదుకోన్ పోషించిన 'సుమతి' పాత్రనే 'కల్కి2'లో అలియా పోషిస్తున్నదనే గాసిప్పులు సోషల్ మీడియాలో జోరందుకున్నాయి.అయితే.. తాజాగా అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం.. అలియా పోషిస్తున్నది 'సుమతి' పాత్ర కాదంట. కథను కీలకమైన మలుపు తిప్పే అత్యంత ప్రాధాన్యత గలిగిన ఓ సరికొత్త పాత్రలో అలియా కనిపిస్తారట. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ పనిమీద అలియా హైదరాబాద్‌లోనే ఉన్నారని వినికిడి. ఇక 'కల్కి 2898ఏడీ'లో దీపిక పోషించిన 'సుమతి' పాత్రకు సాయిపల్లవిని ఎంపిక చేసినట్టు ఇప్పటికే వార్తలొచ్చాయి. వీటికి సంబంధించిన అధికారిక ప్రకటనలు రావాల్సివుంది.



# క్షుద్రపూజల నేపథ్యంలో..

చేతబడులు, క్షుద్రపూజల నేపథ్యంలో నిజజీవితంలో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న మిస్టికల్ థ్రిల్లర్ 'కాళంకి భైరవుడు'. రాజశేఖర్‌వర్మ ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో రితిక, పూజ కిరణ్, భవ్యశ్రీ కీలక పాత్రధారులు. హరిహరన్.వి దర్శకుడు. కేఎన్ రావు, డా.రచ్చమల్ల శ్రీనివాసరావు నిర్మాతలు. వచ్చే నెల 24న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌ని గురువారం హైదరాబాద్‌లో నిర్వహించారు.దర్శకుడు సాయిరాజేశ్ ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. ఈ సినిమాలో భాగం కావడం పట్ల ప్రధాన పాత్రధారులంతా ఆనందం వెలిబుచ్చారు. దర్శకుడు హరిహరన్ విజన్ అద్భుతమని, ఆసక్తికరమైన, స్ఫూర్తిదాయకమైన సంఘటనలతో సినిమా రూపొందుతున్నదని నిర్మాత కేఎన్ రావు అన్నారు.

# వినోదాల పండుగకు శ్రీకారం

అగ్ర కథానాయకులు వెంకటేష్-కల్యాణ్‌రామ్ నటిస్తున్న భారీ మల్టీస్టారర్ గురువారం హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో షైన్‌స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కీర్తి సురేష్, కృతిశెట్టి కథానాయికలు. నాయకానాయికలపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి అల్లు అరవింద్ క్లాప్‌నివ్వగా, సురేష్‌బాబు కెమెరా స్విఛాన్ చేశారు. ప్రముఖ దర్శకుడు కె.రాఘవేంద్రరావు తొలి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. దర్శకుడు అనిల్ రావిపూడి శైలిలో ఆద్యంతం హాస్యభరితంగా సాగే చిత్రమిదని, సంక్రాంతి బరిలో వినోదాల పండగలా ప్రేక్షకుల్ని అలరిస్తుందని, త్వరలో రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సమీర్ రెడ్డి, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్, సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, సమర్పణ: సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్, అర్చన, నిర్మాత: సాహు గారపాటి, రచన-దర్శకత్వం: అనిల్ రావిపూడి.

# ఒకరోజు ఆలస్యంగా..

హర్షిత్ రెడ్డి, స్నేహ మణిమేగలై జంటగా శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన ప్రేమకథా చిత్రం 'దీవాన' విడుదల ఒకరోజు వాయిదా పడింది. ముందస్తు షెడ్యూల్ ప్రకారం నేడు ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని ఒక్కరోజు ఆలస్యంగా ఈ నెల 20న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది.ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలకు మంచి స్పందన లభిస్తున్నదని, హృదయాన్ని కదిలించే భావోద్వేగాలతో ప్రతి ఒక్కరిని మెప్పించే ప్రేమకథా చిత్రమిదని మేకర్స్ పేర్కొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఈశ్వర్‌చంద్, ప్రొడక్షన్ డిజైనర్: ఝాన్సీ గోజల, నిర్మాతలు: వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి, రచన-దర్శకత్వం: శ్రీకాంత్ సంగిశెట్టి.






## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



**అర్జున్ సమాచారం జూన్ 19 మంచిర్యాల ప్రతినిధి:**

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన గోపాల్‌నగర్ గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ సాగు విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని సుష్మా మాట్లాడుతూ రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లడం వల్ల భూసారం పెరిగి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అన్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించడం వల్ల నేల సారవంతంగా ఉండి దిగుబడులు స్థిరంగా ఉంటాయని వివరించారు. వరి, మొక్కజొన్న పంటల అవశేషాలను కంపోస్టు ఎరువుగా మార్చుకోవడం, పచ్చిరొట్ట ఎరువుల పంటలను సాగు చేయడం, పంట మార్పిడి విధానం పాటించడం ద్వారా నేల సారాన్ని పెంచుకొని అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. అదేవిధంగా పప్పుధాన్యాలు, కూరగాయలు, పండ్ల పంటలు, ఆయిల్‌పామ్‌లో అంతర పంటల సాగుతో కలిగే లాభాలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి అర్చన, వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్, కృషి సఖీ మమత, గ్రామ సర్పంచ్ నర్సయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు. తాండూర్ మండలం గోపాల్‌నగర్ గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ సాగు విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని సుష్మా మాట్లాడుతూ రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లడం వల్ల భూసారం పెరిగి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అన్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించడం వల్ల నేల సారవంతంగా ఉండి దిగుబడులు స్థిరంగా ఉంటాయని వివరించారు. వరి, మొక్కజొన్న పంటల అవశేషాలను కంపోస్టు ఎరువుగా మార్చుకోవడం, పచ్చిరొట్ట ఎరువుల పంటలను సాగు చేయడం, పంట మార్పిడి విధానం పాటించడం ద్వారా నేల సారాన్ని పెంచుకొని అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. అదేవిధంగా పప్పుధాన్యాలు, కూరగాయలు, పండ్ల పంటలు, ఆయిల్‌పామ్‌లో అంతర పంటల సాగుతో కలిగే లాభాలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి అర్చన, వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్, కృషి సఖీ మమత, గ్రామ సర్పంచ్ నర్సయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అమ్మ మాట -- అంగన్‌వాడీ బడిబాట



**అర్జున్ సమాచారం జూన్ 19 మంచిర్యాల ప్రతినిది:**

తాండూర్ మండలం తాండూర్ సెక్టార్ లోని మేదరివాడ 2, మహాలక్ష్మి వాడ, అంగన్వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మ మాట -- అంగన్‌వాడీ బడిబాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించి అంగన్వాడీ సేవలను తల్లిదండ్రులకు వివరించారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషించాయని ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వరుపరాణి తెలిపారు. ప్రతి చిన్నారిని అంగన్వాడీలో చేర్చి ప్రభుత్వం అనుమతి పొందాలని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముడిమడుగుల సురేష్, అంగన్వాడీ టీచర్లు స్వప్న, భారతి, వార్డు సభ్యులు, కిషోర బాలికలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవంపై ఇంటింటి ప్రచారం

**అర్జున్ సమాచారం జూన్ 19 మంచిర్యాల ప్రతినిది:**

తాండూరు. జూన్ 19: అంతర్జాతీయ యోగా దినోత్సవ అవగాహనలో భాగంగా శుక్రవారం తాండూర్ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. జూన్ 21, ఆదివారం ఉదయం 6 గంటలకు తాండూర్ ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీలో జరగనున్న యోగా కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ మండల ఆయుర్వేద వైద్యురాలు సౌజన్యతో పాటు వాలంటీర్లు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకొని ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## హనుమాన్ విగ్రహం ప్రారంభించిన నాయకులు

**జగిత్యాల ప్రతినిధి జూన్ 19::**

జగిత్యాల రూరల్ మండలం పోలాస గ్రామంలో సహస్ర లింగేశ్వర స్వామి ఆలయ ఆవరణ లో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన హనుమాన్ విగ్రహన్నీ ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అనంతరం కాంగ్రెస్ అగ్ర నాయకులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ గారి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం పుట్టిన రోజు సందర్భంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ దినేష్,ఐఎంఏ అధ్యక్షులు గజంగి నందయ్య,ఖఎంఎ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి సర్పంచ్ మిల్కురి శంకర్,మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాని శ్రీనివాస్,ముసుకు ఎల్లారెడ్డి,కొత్త మోహన్ అడువల జ్యోతి లక్ష్మణ్ పురుషోత్తం రావు టివి సూర్యం మాజీ సర్పంచ్ చిర్ర నరేష్ దుమల రాజ్ కుమార్ ఖాజిం అలీ ముకేష్ ఖన్నా సురేష్, బీరబతిని శ్రీనివాస్ ,బోనగిరి నారాయణ ,సాయి, విజయ్‌దయల శరత్, చెట్టే భార్గవ్ పాల్గొన్నారు.



# ఇంటింటా చెత్త వేరు చేయండి -- స్వచ్ఛ గ్రామ నిర్మాణానికి సహకరించండి.

**అర్జున్ సమాచారం జూన్ 19 మంచిర్యాల:ప్రతినిది.**



జైపూర్ మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల దుబ్బపల్లి గ్రామంలో స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి చెత్తను తడి, పొడి, శానిటరీ మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసి నిర్దేశించిన డబ్బాల్లో వేయాలని గ్రామస్తులకు వివరించారు. గ్రామ సర్పంచ్ జడి లక్ష్మి మాట్లాడుతూ పరిశుభ్రమైన గ్రామ నిర్మాణానికి ప్రతి కుటుంబం చెత్తను వర్గీకరించి అందించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి తిరుమల మాట్లాడుతూ చెత్తను సరైన విధంగా నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ మిషన్ సిబ్బంది నాలుగు రంగుల చెత్త డబ్బాల వినియోగం, వాటిలో వేయాల్సిన వ్యర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చెంచు కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందించాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**అర్హులైన చెంచు కుటుంబాలకు ప్రత్యేక నిధులతో షెడ్ల నిర్మాణం పూర్తి**

**అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు జూలై 31 నాటికి పూర్తి చేయాలి**

**పారుపల్లి మండల పరిషత్ ప్రైమరీ స్కూల్లో కలెక్టర్ చేతుల మీదుగా అడ్మిషన్లు తీసుకున్న విద్యార్థులు**

**తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**

**ధర్యాపూర్ మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని లెవెలింగ్ చేయాలి**

**పారుపల్లి చెంచు గూడెం, పాఠశాల, తహసీల్దార్ కార్యాలయం, ధర్యాపూర్ మోడల్ స్కూల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి ప్రతినిధి అర్జున్ సమాచార్ , జూన్-19**

సంచార జీవులైన చెంచు కుటుంబాలకు అవసరమైన అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో చెంచుల నివాస గృహాలను, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, ముత్తారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను, ధర్యాపూర్ మోడల్ స్కూల్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా పారుపల్లి గ్రామంలోని సంచార జీవులైన 15 చెంచు కుటుంబాల వారికి అవసరమైన ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, అర్హులైన వారికి పెన్షన్లు ఇటీవల కలెక్టర్ చెరువతో అధికారులు అందించారు.పారుపల్లి మండల పరిషత్ ప్రైమరీ స్కూల్లో కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు అడ్మిషన్లు అందించారు, అర్హులైన చెంచు కుటుంబాలకు కలెక్టర్ ప్రత్యేక నిధుల ద్వారా షెడ్ల నిర్మాణం పూర్తి చేశారు. చెంచు కుటుంబాల కోసం ఇప్పటికే నిర్మించిన 10 గృహాలను పరిశీలించిన కలెక్టర్, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి జూలై 31 నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ముత్తారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ధర్యాపూర్ మోడల్ స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్, పాఠశాల ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని లెవెలింగ్ చేసి విద్యా అవసరాలకు అనుగుణంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో సురేష్, ఏఈలు, డిఇలు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన జైపూర్ మండల కాంగ్రెస్ నాయకులు.

**అర్జున్ సమాచారం జూన్ 19 మంచిర్యాల ప్రతినిది:**



తెలంగాణ రాష్ట్ర గౌరవ కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి గారిని మర్యాదపూర్వకంగా కలిసేందుకు మంచిర్యాల జిల్లా జైపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో సిద్ధిపేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జైపూర్ మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలు, గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలు, రహదారుల అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు పలు ప్రజా సమస్యలపై మంత్రివర్యులతో సుదీర్ఘంగా చర్చించారు. మండలంలోని పలు గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు కొత్త అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి గారు జైపూర్ మండల నాయకులు వినిపించిన సమస్యలను శ్రద్ధగా విని, ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేయాలని సూచించారు. జైపూర్ మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, కార్మిక శాఖ మంత్రిగా డాక్టర్ వివేక్ వెంకటస్వామి గారు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. మండల అభివృద్ధికి అవసరమైన అంశాలను మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంత్రివర్యులను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.